ANDHRA JYOTI. Vijayawada. Regd. No H. 643

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone 4343

సంపుటి 8 :: సంచిక 243 | విజయవాడ, మార్చి 5, 1968 మంగళవారం | 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	పేపెంటో ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఎంట్రమెందటి ప్లాస్టిక్ గ్రంథం

హాంబర్గ్, మార్చి 4 — ప్రపంచంలో తొలిసారిగా పర్చిమ జర్మనీలో ఫ్లాస్టిక్ కాగితంపై ముద్రించబడిన గ్రంథం శాస్త్రాలు ఎదిపేల ప్రతులు ఇటీవల విడుదల చేయబడ్డాయి. రెడరెంట్ బ్రోవర్ ద్రవ్యం నుంచి తయారు చేయబడిన ఈ కాగితం తేమను అంటనివ్వదు. ఏ వాతావరణానికి లొంగదు. ఈ కాగితం ధర ఎత్తికలకు వినియోగించే మేలురకం కాగితం ధరను మించదు. నిల్వరీ బోరన్ అనే పేరుతో పిలవబడుతున్న ఈ ప్లాస్టిక్ కాగితం పుస్తక, పత్రికా ప్రచురణా రంగంలో బహుళ ప్రచారం పొందుతుందని ఆశించబడుతున్నది

రాష్ట్రంలో అంచెలవారీగా పోలీసుదళాల విస్తరణకు కార్యక్రమం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వివరణ

శాంతిభద్రతల పరిస్థితి సంతృప్తికరమని పోలీసుశాఖ పద్దును ప్రతిపాదిస్తూ ప్రకటన

'ఆంధ్రజ్యోతి' ఎలివిధి, హైదరాబాద్, మార్చి 4 —

రాష్ట్రంలో, ప్రత్యేకించి, కల్లోలిత ప్రాంతాలలో పోలీసు దళాలను పెంచాలని ప్రతిపాదిస్తూ, ఇందుకు 25 లక్షల రూపాయలు బడ్జెటులో కేటాయింపు చేశారు.

నేడు శాసనసభలో పద్దుకోట్ల రూపాయలకు పైగా పోలీసు శాఖ పద్దులను ప్రవేశపెడుతూ ముఖ్యమంత్రి పై విషయాన్ని వక్కాణించారు.

ఇటీవలి పరిణామాల దృష్ట్యా రాష్ట్రంలో ప్రస్తుతం శాంతి భద్రతల పరిస్థితి సమీక్షించినట్లు, రాష్ట్రంలో కొన్ని కల్లోలిత ప్రాంతాలలో, ఆ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అదనంగా పోలీసు కార్యక్రమంపై పోలీసు బలగాన్ని పెంచాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

జిల్లా సాయుధ రిజర్వు దళాలు అవసరమైనన్నిచోట్ల ఏర్పాటు చేసి, కొత్త అవసరం తెరవాలని నిర్ణయించినట్లు ఆయన తెలియజేశారు.

విద్యార్థుల ఆందోళన దృష్ట్యా, రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎప్పటికి సమీక్షిస్తూ ముఖ్యమంత్రి సంవత్సర మంతా మోతుమీద పోలీసులు అవసరానికి అనుగుణంగా వ్యవహరించి, శాంతి భద్రతలను సమర్థంగా నిర్వహించారని చెప్పారు.

ఎన్నికల పనులకు తెలిసిన వెంటనే నిజామాబాదు నల్లగొండలో కొన్ని సంఘటనలకు మినహా రాష్ట్రంలో మరికల్లోలాలు సంభవించలేదని ఆయన చెప్పారు.

1966 తో పోల్చితే, గత సంవత్సరం హత్యల సంఖ్య కొంత పెరిగినట్లు ముఖ్యమంత్రి ప్రకటనద్వారా తెలుస్తున్నది. 1966లో 880 హత్యలు జరగగా, 1967లో 933 హత్యలు జరిగాయి.

హత్యల విషయంలో కర్నూలు, గుంటూరు జిల్లాలలో వరసగా 89, 77 హత్యలు జరిగి జిల్లాలవారి జాబితాలో మొదటి స్థానాలకు వచ్చాయి.

1967 లో హత్యలు అంతకు క్రితం సంవత్సరంలోని 8.48 శాతం హత్యలు అయినట్లు నమోదయింది.

హైదరాబాదు, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలో మిగిలిన ప్రాంతాలలో ప్రధానంగా దోపిడీలు జరిగినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ప్రాంతాలు మైనూలు, మహబూబ్‌నగర్ సరిహద్దున వున్నవి.

ఆత్మహత్యల పెరుగుదల

హత్యలవలెనే ఆత్మహత్యలు సంఖ్యలో పెరిగింది. 1966 లో 2753 ఆత్మహత్యలు జరగగా, 1967 లో ఆ సంఖ్య 3020కు పెరిగింది.

పోలీసులకు గృహవసతి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం 1966-67లో 17.73 లక్షల రూపాయలు, గత సంవత్సరం ఎనిమిది లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ సమయంలో నాలుగు పరిపాదనల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం 281 వేల రూపాయలు మంజూరు చేసినట్లు, కేంద్ర ఋణ సహాయం సమస్య పరిశీలనలో వున్నట్లు ఆయన చెప్పారు.

పోలీసు సిబ్బందికి క్వార్టర్స్ నిర్మాణంకు పాలు, 45 కోట్ల పోలీసు సేవస్థల నిర్మాణానికి, కొన్నికోట్ల పోలీసు వాహనాలకు గారేజీల నిర్మాణానికి, విజయవాడలో పోలీసు కుక్కల దొడ్డి నిర్మాణానికి

(మిగతా 3 వ పేజీలో)

జనసంఘ్ కార్యకర్తల అరెస్టు

ఢిల్లీలో కచ్ అవార్డు వ్యతిరేక ప్రదర్శనల సందర్భంగా

న్యూఢిల్లీ, మార్చి 4 — ఉపేంద్రపు ఉత్తర్వులను ఉల్లంఘించారన్న ఆరోపణపై నేటి ఉదయం పోలీసులు ఎల్లుడు ఎం. పి లతోసహా 38 మంది జనసంఘం కార్యకర్తలను అరెస్టు చేశారు.

ఢిల్లీలోని జనసంఘం విజ్ఞప్తిని పురస్కరించుకొని ఎలుపుకు జనసంఘం కార్యకర్తలు నేటి ఉదయం పటేల్ చౌక్ సమావేశమైనారు. కచ్ అవార్డుకు వ్యతిరేకంగా ఎదేశంగాళాల కార్యాలయం ముందు ప్రదర్శన జరపాలని వారు సంకల్పించారు.

జనసంఘం కార్యదర్శి శ్రీ జగన్నాథరావు జోషి, ఢిల్లీ ప్రదేశ్ జనసంఘం అధ్యక్షుడు డాక్టర్ మహావీర్ నాయకత్వాన ఈ ప్రదర్శనలు అడ్డుకున్నారు.

ఈ సందర్భంలో అరెస్టయిన ఎం.పి ల పేర్లు: శ్రీ జగన్నాథరావు జోషి, శ్రీ ఎం. ఎస్. కోంధి శ్రీ రామేశ్వరరావ్ విద్యార్థి, శ్రీ ఎస్. ఆర్. శర్మ.

అరెస్టయిన వారిలో మెట్రోపాలిటన్ కౌన్సిలర్ జనసంఘం పార్టీనేత శ్రీ మదన్ లాల్ ఖురానా, మరికొంత మంది మెట్రోపాలిటన్ కౌన్సిలర్ సభ్యులు వున్నారు.

కచ్‌లోని మన ప్రాంతాలను కొన్నింటిని పాకిస్తాన్‌కు అప్పగించాలన్న భారత ప్రభుత్వం నిర్ణయంపట్ల వ్యతిరేకత తెలియజేయడానికి కాయిదా 144 వ సెక్షన్ ఉల్లంఘనలను అరెస్టు కావడానికి ముందు ఒక ప్రకటనలో శ్రీ జగన్నాథరావు జోషి తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్‌తో సంప్రతింపులనైనా ఉపసంహరించుకోవాలని లేదా రాజీనామా చేయాలని ఆయన కోరారు.

రాజ్యసభలో జనసంఘ్, ఎస్.ఎస్.పి సభ్యుల వాకౌట్

కచ్ అవార్డు అమలుసమస్యపై

న్యూఢిల్లీ, మార్చి 4 — కచ్ అవార్డు అమలుపై పాకిస్తాన్‌తో చర్చలను వాయిదా వేయాలనే ప్రభుత్వం నుంచి హామీ పొందడానికి చేసిన ప్రయత్నం విఫలం కావడంతో నేడు రాజ్యసభలో జనసంఘం, సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.

కచ్ అవార్డుపై నేడు ఢిల్లీలో ప్రారంభమైన చర్చలు, ఆ అవార్డును పార్లమెంటు చర్చించేవరకు వాయిదా వేయాలని శ్రీ ఎస్. ఎస్. మండారి (జనసంఘం) శ్రీ రాజ్‌నారాయణ (ఎస్. ఎస్. పి) రాజ్యసభ అధ్యక్షుడు శ్రీ వి. వి. గిరితో అరగంటకుపైగా వాదించారు.

ఈ అవార్డుపై సత్వరమే చర్చ జరపవలసిన హామీ పొందడానికి వారు యత్నించారు.

ఈ సమస్యపై రేపు ప్రశ్నోత్తరాల తర్వాత చర్చ జరగగలదని శ్రీ వి. వి. గిరి ప్రకటించారు.

ఇండియా, పాకిస్తాన్ చర్చలను వాయిదా వేయాలన్న సూచనను కాంగ్రెసు సభ్యుడు శ్రీ మోహన్ ధారియా కూడా బలపరచారు. సభికులు పరిశీలించకుండా దానిపై చర్చలు జరపడం సభను అగౌరవపరచడమేనని ఆయన అన్నారు:

మొన్న ఫిబ్రవరి 29 వ తేదీన తన జన్మదినోత్సవం నాడు మమమనితో ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్

కచ్చాతీవు సమస్యపై త్వరలో ఇండియా, సింహళం మధ్య చర్చలు

-రాజ్యసభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4 —

కచ్చాతీవు యాజమాన్యం విషయంలో ఇండియా, సింహళం మధ్య ఎర్పడిన వివాదాన్ని గురించి రెండు దేశాల ప్రతినిధులు అద్యతనభావిలో చర్చించగలరని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలో చెప్పారు.

అట్టి సమావేశం జరగాలని సింహళం ప్రధాని డడ్లీ సేనానాయకే సూచించినట్లు తమకు చెప్పారు.

ఇండో-సింహళం సంబంధాలను సమీక్షించడానికి రెండు దేశాల ప్రతినిధులు తరచు సమావేశం కావాలని, రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాలకు అనుగుణంగా ఇటువంటి సమావేశం జరగాలని ప్రధాని డడ్లీ సేనానాయకే తనసందేశంలో సూచించారు.

న్యూఢిల్లీలోని సింహళం కమిషనరు కార్యాలయ భారత హైకమిషనర్ల ద్వారా భారత ప్రభుత్వానికి ఈ వర్తమానం పంపింది.

సింహళం మైత్రీ పూర్వక వైఖరిని అవలంబిస్తున్నందుకు ప్రధాని ప్రశంసిస్తూ, రెండు దేశాల మధ్య సత్సంబంధాలు వున్నప్పుడు ఆ సమావేశం సత్ఫలితాలను ఇవ్వగలదన్న ఆశాభావాన్ని శ్రీమతి గాంధి వెలిబుచ్చారు.

డిడీ సేనా నాయకేతో శ్రీ గుండేవియా చర్చలు

కొలంబో, మార్చి 4 — సింహళంలోని భారత హైకమిషనర్ శ్రీ గుండేవియా నేడు ప్రధాని డడ్లీ సేనానాయకేను కలవనుకొని తన్వారి దీవిని సంబంధం ప్రభుత్వం వైఖరిని వివరించాలని కోరారు.

రెండు ప్రభుత్వాలు దీవిని గురించి సమగ్రంగా చర్చించేంతకు సింహళం ప్రభుత్వం ఎటువంటి ఎటువర్క్ గైకొనలేదని హామీ నివ్వవలసిందిగా ప్రధాని డడ్లీ సేనానాయకేను శ్రీ గుండేవియా కోరినట్లు తెలుస్తున్నది.

అదేమి తమదేనని శ్రీ సేనానాయకే ఖండించినట్లు తెలుస్తున్నది.

ధర్మపురి జిల్లాలో విహోసూరు సమీపాన గల పూపపల్లి గ్రామంలో క్రిందటి శుక్రవారం నాడు విషాహారం తినడంవల్ల ఒక కుటుంబంలోని అదుగురు సభ్యులు మరణించినట్లు వేలం వార్త.

కచ్ అవార్డు అమలుకు తీసుకోవదగు చర్యలు

ఇండో-పాక్ ఉద్యోగుల చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 4 —

కచ్ అవార్డు అమలుకు అనుసరించవలసిన పద్ధతులను గురించి చర్చలు జరపడానికి ఇండియా, పాకిస్తాన్ ఉద్యోగుల సమావేశం నేటి ఉదయం ఇక్కడ ప్రారంభమైనది.

ఈ చర్చలలో పాల్గొంటున్న పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి సిద్దు సర్వేస్ డైరెక్టరు శ్రీ అల్లాబుద్దీన్ నాయకుడు యీ ప్రతినిధి వర్గంలో ఇంకా ఈ క్రిందివారు డిప్యూటీ డైరెక్టరు శ్రీ రఫీక్, ముమీరీ, అలీ గ్రూప్ డైరెక్టరీ జనరలు శ్రీ ఎన్. ఎ. వహీంద్, పాకిస్తాన్ విదేశాంగశాఖ డైరెక్టరు వహీం అమీన్.

పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి హైదరాబాద్ హౌస్ వద్ద భారత ప్రతినిధివర్గం నాయకుడు న్యాయశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ బి. ఎన్. లోకూరి స్వాగతం చెప్పారు.

భారత ప్రతినిధి వర్గంలో ఈ క్రిందివారు వున్నారు. విదేశాంగ శాఖాంతర్ప్రదేశ డైరెక్టర్ శ్రీ కృష్ణారావు, గుజరాత్ ప్రభుత్వం రెవిన్యూశాఖ కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. గిరి, గుజరాత్ చీఫ్ ఇంజినీరు శ్రీ కంజిభాయ్, సరిహద్దు రక్షణదళం (బిగేడియర్ వాదిరిచా, సర్వేశాఖ డైరెక్టరు పి. రెడ్డి, డిప్యూటీ డైరెక్టరు శ్రీ టి. ఎన్. పేడీ, విదేశాంగశాఖ సహాయ న్యాయ సలహాదారు శ్రీ పి. శేషద్రి, గుజరాత్ ప్రభుత్వం డిప్యూటీ సెక్రటరీ శ్రీ కె. పి. పటేల్.

ప్రభుత్వం చర్యలు

లోకసభలో పలువురి విశేష విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 4 — పార్లమెంట్ ఆమోదాన్ని పొందకుండా కచ్ అవార్డు అమలుకు పాకిస్తాన్‌తో ప్రభుత్వం సంప్రతింపులు జరుపుతున్నందుకు నేడు లోకసభలో పలువురు సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ఈ వివాదాన్ని అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు వప్పించడానికి ప్రభుత్వం లోగడ ఆమోదించినదని, ఉప ఎదాని మూర్తీ దేశాయ్ చేసిన వాదన పట్ల సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రశ్నోత్తరాలు ముగిసిన వెంటనే ఈ సమస్యను జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పాయి లేవనెత్తారు.

శ్రీ వాజ్‌పాయి, శ్రీ నాథ్ పాయి ఆవార్యరంగా, శ్రీ హిరేన్ ముఖర్జీ, కాంగ్రెసు సభ్యులు శ్రీ డి. ఎస్. తివారి, శ్రీ నారాయణరావు ప్రభృతులు ఒక తీర్మానం రూపంలో పభుత్వం పార్లమెంటు అనుమతి పొందవలసినదని వాదించారు.

శ్రీ దేశాయ్ మాట్లాడుతూ పాకిస్తాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఈ అవార్డును కొంత వ్యవధిలో అమలు జరపవలసి వున్నదని అన్నారు.

అధ్యక్షుని తీర్మానంపై చర్చ వంతర్పంలో కూడా కచ్ అవార్డును గురించి చర్చింపడం జరిగినదని, ఆ తీర్మానంపట్ల విగిపోయినదని ఆయన అన్నారు.

అధ్యక్షుని తీర్మానం వీగిపోయినందువల్ల ఆ అవార్డును అమలుజరిపే అధికారాన్ని ప్రభుత్వానికి ఇచ్చినట్లు కాదని శ్రీ వాజ్‌పాయి చెప్పారు.

కచ్ అవార్డుపై అధికారమైన తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టాలని ఆయన చెప్పారు.

భారత భూభాగాన్ని పాకిస్తాన్‌కు అప్పగించడానికి రాజ్యాంగాన్ని సవరించవలసి వుంటుందని శ్రీ వాజ్‌పాయి వాదించారు.

కేన్యా భారతీయుల పట్ల బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి

కామన్వెల్తుతో ఢిల్లీ తెగతెంపులు చేసుకోవాలన్న సూచనకు ప్రధాని తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 4 —

బ్రిటన్ వెళ్ళడానికి అనుమతి పొంది వున్న కీన్యాలోని భారతీయుల విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా కామన్వెల్తు నుంచి ఇండియా వైదొలగాలన్న మాదనను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు తోసిపుచ్చారు

కాంగ్రెసు పార్లమెంటరీ కార్యవర్గం సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి గాంధి ఇలా అన్నారు:

"ఈ విషయంలో తెలివిగా నిర్ణయం తీసుకోవాలి. దీనివల్ల రాగల పరిణామాలను జాగ్రత్తగా ఎరిగించారు"

బ్రిటన్ వెళ్ళడానికి అనుమతి వున్న భారతీయులు బ్రిటన్‌లో ప్రవేశించడానికి అనుమతి పొందే నిమిత్తం దౌత్యాధికారులు వత్తిడి తీసుకొనినందుకు తగు కృషి

(మిగతా 3 వ పేజీలో)

తిరుపతి-రేణిగుంట అదనపు రైలుమార్గం

తిరుమలదేవస్థానంచే రు 15 లక్షల కేటాయింపు

తిరుపతి, మార్చి 4 — తిరుపతి రేణిగుంటలమధ్య అదనపు బ్రాడ్‌గేజ్ రైలు మార్గంకొరకు పనులు ప్రారంభం తిరుపతి దేవస్థానం ప్రస్తుత సంవత్సరం బడ్జెట్లో సవరించిన అంచనాలలో 15 లక్షల రూపాయలు ప్రత్యేకించింది.

1968-69 సంవత్సరం దేవస్థానానికి 3.4 కోట్ల రూపాయలు ఆదాయం రాగలదని 2.4 కోట్ల మేరకు ఖర్చు వుండగలదని నిన్న జరిగిన సమావేశంలో దేవస్థానం బోర్డు అంచనా వేసింది.

అంచనాల ప్రకారం దేవస్థానం విద్యా సంస్థల నిర్వహణకు 26.8 లక్షల రూపాయలు వ్యయం చేస్తున్నది.

యాత్రికులకు సత్రాల నిర్మాణం, మంచినీటి వసతి మొదలగు అత్యవసర సౌకర్యాల కల్పనకు కోటి రూపాయలు కేటాయించారు.

కొత్తపేటలో అగ్నిప్రమాదం

కాకినాడ, మార్చి 4 — కాకినాడలోని దుమ్ములపేటలో గత రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో దాదాపు 120 పూరిళ్ళు భస్మమయ్యాయి.

ఈ ప్రమాదంవల్ల 150 కుటుంబాలవారు నిర్వాసితులయ్యారు. అయితే ప్రాణనష్టం సంభవించలేదు. 60 వేల రూపాయల వరకు ఆస్తినష్టం జరిగివుండవచ్చునని అంచనా.

లోకంతీరు

"సినిమాలు చూసిస్తా నని తీసుకొచ్చినుగాని చేసేతప పహారాలో అన్నీ కొంటా నని ఏనాడు నేననలేదు!"

హైకో ఫాబ్రిక్స్

14 వ అఖిలభారత చేనేత వారోత్సవం

రూపాయకు

10 పైసల ప్రత్యేక రిబేటును

వినియోగించుకోండి

3.3 68 నుంచి 10-3-68 వరకు

అనేక అందమైన రంగులలోను, డిజైనులలోను మంచి నిలింగులను లభించును పోలంపల్లి పైజామా తై గుడ్డలు-సిద్దిపేట బుకరీలు-శుభ్రమైన గద్వాల్ గోడ్డ ఎంబ్రాయిడరీలు - శంకరు మనోహరమైన ఆర్డరు సిల్కులు వగైరా.

మా హైకో ఫాబ్రిక్సు ఎంపోరియములలో

లభించును

హైదరాబాద్ : సండ్‌లూం వీవర్స్ సెంట్రల్ కో - ఆపరేటివు అసోసియేషన్ లిమిటెడ్

నారాయణ్‌గూడ, హైదరాబాద్ 29. ఏ. పి.

తెలిసిందల్లా నాకొక్కటే!!
ఎంతదుర్మార్గులైనా
సన్మార్గులవుతారనే
నమ్మకం!

విజయ సురేష్ కంబైన్స్
పాపకోసం
నిర్మాత
జి.నాగేశ్వరరావు
దర్శకత్వం
జి.వి.ఆర్.శేషగిరిరావు
VIJAYA

కొత్త సంవత్సరం కీలక ప్రారంభంలో
కొత్త దనం కలకుటుంబ చిత్రాని
మీరు సకుటుంబంతో మెచ్చే విధంగా
మార్చి 9 ఉదయం
ఆట నుంచి ప్రారంభిస్తున్నాం
అదే- ఆజేమ్ అర్పు వారి-

తల్లిప్రేమ

నిర్మాత...M. ఆజేమ్. దర్శకత్వం...శ్రీకాంత్
మారిపోతాం తప్పక మాపిదగిన
మహత్తర కుటుంబ గాథా చిత్రం. "పూర్ణి రిలీజ్..
NAVARANG

ఆద్యంతం, జిగి, బిగి, కెలిగిన,
అద్భుత సాంఘిక చిత్రం
"భార్య" అని ఆబాల గోపాలం
అంటున్నారు.....మీరు చూశారా?
వెంటనే చూచి ఆనందించండి.



1968 మార్చి 5 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ షష్ఠి
షష్ఠి : రా॥ 8.40 తరువాత ఉ॥ 6.33
వర్జ్యం: రా॥ 7.12 నుంచి 9.38 వరకు
• • •
1968 మార్చి 6 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ సప్తమి
సప్తమి: రా॥ 10.46 కృత్తిక ఉ॥ 9.10
వర్జ్యం రా॥ 2.50 నుంచి 4.38 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఇండో-పాక్ సామరస్యం

కాంగ్రెసు జాతీయసంస్థ కాబట్టి, మతం ప్రాతిపదికగా దేశ విభజనను అది వ్యతిరేకించడం సహజమే. ఇండియా, పాకిస్తాన్‌లుగా భారత ఉపఖండం విభజనను కాంగ్రెసు శాయశక్తులా ప్రతిఘటించిన మాటకూడా నిజమే.

కాని, దేశ విభజన అనివార్యమైనప్పుడు కాంగ్రెసు అందుకు హృదయపూర్వకంగానే ఆమోదించింది. కొత్తగా అవతరించిన పాకిస్తాన్ సుఖశాంతులతో వర్ధిల్లాలని అది మనసారా కాంక్షించింది.

అయితే, పాకిస్తాన్ మాత్రం అది మంచి ఇందుకు భిన్నంగానే నడుస్తున్నది. ఇండియా పట్ల అది ఎన్నడూ నమ్మకాన్ని చూపించలేదు. తాము పాకిస్తాన్‌కోసం ఎలాంటి త్యాగాలు చేయకపోయినా, ఎన్నడూ జెయిలుకు వెళ్ళకపోయినా భారత జాతీయ నాయకుల త్యాగాల వల్లనే, వారు నిర్వహించిన స్వాతంత్ర్యోద్యమం వలనే భారత ఉపఖండానికి స్వాతంత్ర్యం వచ్చిందన్న విశ్వాసమైనా ముస్లింలీగ్ నాయకులు ప్రదర్శించలేదు.

ఏశేషించి, పాకిస్తాన్ సంస్థాపననాటి నుంచి పిలిచినప్పుడెల్లా ఇండియాపై ఒకరాయి వేయాలనే పాక్ నాయకులు ప్రయత్నిస్తున్నారు. అవకాశం చిక్కినప్పుడెల్లా ఇండియాపై ఒక దెబ్బతీయడానికే వారు సిద్ధమౌతున్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన రెండు నెలల లోపలనే పాక్ నాయకులు కాశ్మీర్‌లోకి దుండగులను పంపి, దాన్ని దురాక్రమణ చేయడానికి యత్నించారు. ఆ సమస్య ఇప్పటికీ "రావణాసురుని కాష్ఠం" వలె మండుతూనే వున్నది.

పాకిస్తాన్ అంతటితో వూరుకున్నదా? ఇండియాతో చైనా గిల్లికజ్జా పెట్టుకుంటే "నా శత్రువు శత్రువు నా మిత్రు"డన్న సూత్రం ప్రకారం చైనాతో చెలిమిచేసి, ఇండియా, చైనాల మధ్య వివాదం మరింత బిగిసేటట్టు శాయశక్తులా ప్రయత్నిస్తున్నది. 1962 లో చైనా మనపై దురాక్రమణ చేసినప్పుడు పాకిస్తాన్ మనపట్ల అవలేశంగానైనా సానుభూతిని ప్రదర్శించకపోగా, చైనా నే వెనుకవేసుకు వచ్చింది.

వున్నటువుండి, 1965లో పాకిస్తాన్ కచ్ సమస్యను సృష్టించి, దానిలోని ఏడువేల చదరపు మైళ్ళ భూభాగం తనదేనని మడతపేచీ పెట్టి, ఆ ప్రాంతంపై దురాక్రమణ జరపడానికి ప్రయత్నించింది. తరిగి 1965 ఆగస్టులో అది కాశ్మీర్‌ను ఆక్రమించుకొనడానికి ప్రయత్నించింది. ఈ సారి చైనా దానికివత్తాసుగా వచ్చింది.

పాకిస్తాన్ తనపట్ల ఇలా కార్పణ్యంతో వ్యవహరిస్తున్నా ఇండియా దానితో సమాధాన సాధనేచ్ఛతోనే వ్యవహరిస్తున్నది. ఎందువల్ల?

పాక్ నాయకులు గుర్తించినా, గుర్తించక పోయినా ఇండియా. పాకిస్తాన్‌లు ఇరుగు పొరుగు దేశాలు. ఒక దేశంలోని పరిణామాల ప్రభావం రెండవ దేశంపై ఎంతో కొంతో ప్రసరించక తప్పదు. ఒకే ఉప ఖండంలో వున్నందుకు మంచి చెడులను రెండు దేశాలు సమానంగా అనుభవించక తప్పదు. ఈ ఉభయ దేశాలు కలహించుకుంటూ పోతే, రెండింటి రక్షణ ఖర్చులు పెరిగడం, అభివృద్ధి కార్యక్రమాలు నడుచుకోవడం వీనా అన్య ప్రయోజనం సిద్ధించబోదు.

ఈ విషయాన్ని గుర్తించినందువలనే భారతీయ నాయకులు పాకిస్తాన్‌తో సయోధ్యను కాంక్షిస్తున్నారు. అందువల్లనే, ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ మొన్న ఢిల్లీలో పాక్ విలేకరులతో మాట్లాడుతూ ఇండియా; పాకిస్తాన్‌ల మధ్య ఇప్పటి అపోహలు, అసహజమైన శత్రుత్వం అచిరకాలంలోనే తొలగిపోయి రెండింటి మధ్య సామరస్య సుహృద్భావాలు వెల్లి విరియగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ రెండు దేశాల మధ్య సామరస్యానికి కాశ్మీర్ సమస్య అడ్డుగా వున్నదని పాక్ నాయకులు చెప్పవచ్చు కాని, "కాశ్మీర్ సమస్య" పరిష్కారం కాబోదు కారణం- ఇండియా దృష్టి నుంచి అది ఏనాడో పరిష్కారమై పోయింది. కాగా, దాన్ని పదే పదే తిరగదోడి ప్రయోజనం లేదు. పరిష్కారంకాని కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్ వల్లించకుండా ఆర్థిక, వాణిజ్య రంగాలలో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవడం ఉభయదేశాలకు శ్రేయస్కరం. ఆర్థిక, వాణిజ్య సంబంధాంధవ్యాలు దృఢతరమైతే, అవి రాజకీయ విభేదాల పరిష్కారానికి దోహదం చేస్తాయికూడా. ఈరెండు రంగాలలో ఉభయదేశాల మధ్య పరస్పర సహకారం అభివృద్ధిచెందినప్పుడు సామరస్య సుహృద్భావాలు వాటంతట అవే నెలకొనగలవు.

కాగా, ఈ విషయాన్ని భారతీయ నాయకులు గుర్తించినటు పాక్ నాయకులు కూడా ఎంత త్వరగా గుర్తిస్తే భారత ఉపఖండానికి అంతగా శుభోదర్కం కాగలదు.

చేనేత పరిశ్రమ

అనాదిగా వున్నది మన దేశంలో చేనేత పరిశ్రమ. ఒకప్పుడు ఈ పరిశ్రమ మన దేశంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. భారతీయ తీరాలనుంచి విదేశ వాణిజ్యానికి బయలుదేరే నౌకలలో చేనేత వస్త్రాలు పుష్కలంగా వుండేవి. అందంలోనేమి, ఆకర్షణలోనేమి, మన్నికలోనేమి భారతీయ చేనేత వస్త్రాలకు విదేశాలలో మంచి గిరాకీ వుండేది.

అయితే, బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో బాగా దెబ్బతిన్న భారతీయ పరిశ్రమలలో చేనేత ముఖ్యమైనది. తమ మిల్లులకు అడ్డం వస్తున్నదని, తమ లాభాలకు ఆటంకంగా వున్నదని బ్రిటిష్‌వారు ఈ పరిశ్రమకు పీలేనన్ని అడ్డంకులు కల్పించారు. చేనేతపారిశ్రామికుల వ్రేళ్ళుకూడా నరికించినట్టు కొన్ని కథలు ప్రచారంలో వున్నాయి.

ఇంతటి దమననీతిని ఎదుర్కొని మన దేశంలో చేనేత పరిశ్రమ నిలబడ గలిగింది. బ్రిటిష్ వారి స్వార్థదృష్టి వల్ల సంక్షీణితమైపోయిన ఈపరిశ్రమ ఇటీవలి కాలంలో క్రమంగా కోలుకుంటున్నది. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఈ పరిశ్రమ అయిదు లక్షల కుటుంబాలకు జీవనాధారంగా వున్నది. దాదాపు 25 లక్షల మంది దీనిపై జీవిస్తున్నారు. అందువల్ల ఈ పరిశ్రమ ఏ పాటి దెబ్బతిన్నా, నిరుద్యోగ సమస్య మరింత తీవ్రం కావడం తథ్యం.

కాగా, ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం దాని అభివృద్ధికి కొన్ని చర్యలు తీసుకొనకపోలేదు కాని, అవి పరిశ్రమ ఇతోధికాభివృద్ధికి దోహదం చేయడంలేదు. ప్రభుత్వం చేస్తున్న సహాయం చాలడంలేదని కూడా పరిశ్రమలోని వారి నుంచి తరచుగా ఫిరాదులు వినవస్తున్నాయి. బహుశా ఈ పరిశ్రమ ఢిల్లీకి దూరంగా దక్షిణాదిలోనే హెచ్చుగా కేంద్రీకృతమై వున్నందువల్ల సహాయంకోసం అది చేసే అభ్యర్థనలు కేంద్రం చెవికి త్వరగా ఎక్కడం లేదేమో!

ఈ పరిశ్రమ సమగ్రాభివృద్ధికి కనీసం పదిహేను కోట్ల రూపాయలైనా అవసరమై వుండగా, ఇప్పుడు దానికి రెండు కోట రూపాయలు మాత్రమే ధనసహాయం లభిస్తున్నది. అలాగే మరమగ్గాల సమస్య, చేనేత పరిశ్రమకు చీరెలు, ధోవతుల ఉత్పత్తి కేటాయింపు సమస్య మొదలైనవి వున్నాయి. ఈ సమస్య లన్నింటిని పరిష్కరించినప్పుడే పరిశ్రమ మరింతగా ముందుకుపోగలుగుతుంది.

ఇటీవల చేనేత వస్త్రాల అమ్మకం తగ్గిపోయిందని మొన్న హైదరాబాద్‌లో ఒక ఉన్నతాధికారి చెప్పినటు వచ్చిన వార్త ఆందోళన కరమైటనిది. దీనికి కారణాలను పరిశీలించి, వాటిని నివారించడం జరగాలి.

చేనేతవస్త్రాల ఫ్యాషన్లు, డిజైన్లు మార్చి వాటిని విదేశీయులకు మరింత ఆకర్షణీయంగా రూపొందించగలిగితే, వాటికి విదేశాలలో మంచి మార్కెట్టు లభిస్తుంది.

ఈ సమస్యలన్నింటిపై అటు ప్రభుత్వం దృష్టిని, ఇటు పరిశ్రమలోనివారి దృష్టిని ఆకర్షించడానికి ప్రస్తుతం జరుగుతున్న చేనేత సప్తాహం తోడ్పడగలిందని ఆశిస్తున్నాము.

గౌహతి అల్లర్ల వెనుక విదేశ హస్తం?

ఆదివారం జనవరి 28 వ తేదీ భారత రిపబ్లిక్ దినోత్సవం తెల్లవారేప్పటికి అన్ని ప్రముఖ భవనాలపైన, వ్యాపార సంస్థలు పరిశ్రమలపైన భారత రిపబ్లిక్ పతాకాలు రెపరెపలాడాయి. గౌహతిలో విశాలమైన మైదానం జడపీ ఫీల్డ్ లో ఉదయం తొమ్మిది గంటలకు సైనిక పదాతిదళాలు, విమాన, నౌకాదళాలు ఎన్ సి సి దళాల ప్రదర్శన వుందని ప్రకటించారు కాని, అంతకుముందు సాయంత్రం "రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలను బహిష్కరించి, స్వాతంత్ర్యపోరాట సమయంలో వాల్సాంగ్" అని పిలవబడిన గౌహతి విద్యార్థుల యూనియన్ ఒక కరపత్రం పంచింది. నేటి కేంద్ర పరిపాలకుల వలనే అస్సాం పాలకులు కూడా అబద్ధాలకోరులు కదా. ఆర్థంలేని కేకలు" అని అలా వుండగా ఈ విషయాన్ని విస్మరించి, అంతా సాఫీగా నడుస్తుందని భావించి వుంటారు.

పాలకుల వ-గతేమోకాని గౌహతి ప్రజలకు విషయం అర్థమైనట్టున్నది. వీధులలో ఎక్కడ మానవసంచారం కనిపించలేదు. కొద్దిమంది ఉన్నతాధికారులు మినహా "జడపీఫీల్డు"లో ఎవరు కనుపించలేదు. ఉదయం తొమ్మిది గంటలవుతున్నది ఒక పెద్ద గుంపు వూరేగింపుగా "జడపీఫీల్డు ముఖద్వారం దగ్గరకు చేరుకొంది

రిపబ్లిక్ దినోత్సవానికి వెళ్ళదలచుకొని అలవ్యంగా కార్లలో వచ్చిన పెద్దమనుషులు గేటువద్దగా వున్న గుంపును చూచి వెనక్కి వెళ్ళారు. అలవ్యమైతే ఏమవుతుందో ఎవరి కేమి? భారీగావున్న పోలీసులు చడీచప్పుడు లేకుండా జాతీయ పతాకాన్ని అవమానించి మిగిలినవాడు విరేదారిన వెళ్ళిపోయాడు!

గుంపు పీఠు కు ఎగబాకింది విచిత్రమైన విషయమేమిటంటే బహిష్కరణకు పిలుపు ఇచ్చిన విద్యార్థి యూనియన్ నాయకులుగాని, విద్యార్థులు కాని అ గ్రూపులో లేరు. ఇలా జరుగుతుందని తెలిసుంటే వారా కరపత్రమే వెయ్యరేమో! ఏమైతేనేమి వేలాది జనం హఠాత్తుగా బహిష్కరించింది. అస్సాంలో పెద్ద దయిన గౌహతిలో మొత్తం వత్తువ్యాపారం ఈ బహిష్కరణలో నే నడుస్తుంది, మైదానపువు వున్న అ బజారు కొన్ని నిమిషాలలో బూడిదయిపోయింది.

అప్పటికి ఎన్నో సార్లు గుంపులు అనేకం కలిగాయి, మరి పెద్ద గుంపైపోయింది. ప్రక్కనేవున్న రోడ్లన్నీ ఎగబడ్డారు. ఏ డబ్బు, డీ. గోడవున్, ఇండియన్ బుకాలో, ఎ కిరి ప్యాకరీలు, జ్యూట్ మిల్లు ఇంకెన్నో ఫ్యాక్టరీలు పెద్ద అస్తులు మంటలో భస్మమైపోయాయి లూటీలకు లెక్కలేదు. చలికాలంకనడంతో అంతర్భాగమైంది. అంటంతో గుంపులు వంతుపై చెందలేదు. ప్రముఖ పత్రికా పత్రికలపైన, రాజకీయ పార్టీల ఆఫీసులపైన దండయాత్ర చేశారు. జాతీయ పతాకాలు కనుపించిన చోటంతా కిందికి లాగి కాల్చివేశారు. "ఒక్క అతివాద కమ్యూనిస్టు ఆఫీసు మినహా" (అస్సామ్ ఫిబ్రవరి 4 తుదకు మితవాద పార్టీతో సహా అన్ని తగలబడ్డాయి. గ్రంథాలయాలు సయితం కనుమరుగేలేదు ఇలా కొన్ని కోట్ల రూపాయల ఆస్తి ధ్వంసమైతే కొన్ని కోట్ల ఆస్తి దోంగిలించబడింది.

ఎప్పటి వరకు కాంగ్రెస్ రాజధానిలో ఇంతజరుగుతూంటే ప్రభుత్వం ఏమి చేస్తున్నదు అనే అనుమానం ఎవరినైనా వేధించి అన్ని జాగూహించి నట్టే జరుగుతాయనుకొనే అల్పసంతోషులకు, ఇంత అనూహ్య అనాలక వెల్లువ తటస్థించి నప్పుడు తిరుకొలేక ఆగ్రహంతో ఇండియా వుంది పొయ్యారేమో! బాధ లగిలి పక్కి ఒక్కడూ ఏదిలో కనుపించలేదు. పోలీసులుమా తం లేకపోలేదు కాని ఒక్క లాఠీకాని ఒక్క తుపాకీకాని పైకి తీసిన పాపాన పోలేదు. గుంపుల రక్షణకు కాపలా వేసిన వద్ద గుంపుల వెనకాల కనిపెట్టుకొనివున్నారు

ఎందుకు జరిగినట్టివంటా? ఎవరు దీనికి కారణం? అనే ఎవయాలపైన పాలకుల నుంచి సందేశులవరకు ఎక్కడ కిల్మ్ పరికి ఎవాజ

శ్రీ

జి. వి. కొండయ్య

గానె సాగిపోతున్నది. "ఇండియా మరొ విదుత్సాం కాముండా?" అనే హెడ్ లైన్ ఒక ఎత్తయితే "గౌహతిలో జరిగింది వూహాలకు అతీతం" అని "అస్సాం ప్రజ్ఞులకు ఎత్తిక అంటుంది.

గౌహతిని సందర్శించి వచ్చిన రాజస్థాన్ ఆర్థిక మంత్రి శ్రీ త్రిపాఠి ఇది మూడు సూత్రాల చేతా ఎక్కిస్తున్న పథకంలో భాగం" అని చెప్పి "జాతి తత్వం గ్రద్దిది కాకుండా జీర్ణమైంది బాడాసు, భావావృత్తి తత్వాలకన్న బలిసమైంది అస్సాంను చిన్నాభిన్నం చేయడానికి తెలివయిన బాలాత్మకమైన కుట్ర జరుగుతున్నది. కొండజాతులకు పిలిచుమి ప్రజలకు వైరుధ్యాలు పెంచుతున్నారు అస్సా అస్సాం వారికినవి భారతీయత్వజాతీయతాదృక్పథములు పురికొల్పుతున్నారు. మంగోలియన్ జాతివారికి ప్రత్యేక దేశం కావాలని తత్వం పురికొల్పి ఎట్టిన తెంగా లీనుంచి దార్జిలింగ్‌ను, ఉత్తర ప్రదేశ్‌నుంచి కొండ ప్రాంతాలను కాశ్మీర్ నుంచి లడఖ్‌ను చీల్చి ఒకటి చేయాలని. అందుగా విరోధదుంబుంచి భారత దేశంలో చైనా ప్రవేశించడానికి రాజబాట లను ఏర్పరించాలని ప్రత్యేక పాకిస్తాన్ తొడ్పడుతుంది" అంటాడు త్రిపాఠి

"గౌహతి విద్యంస కాండలో విదేశ హస్తం వుందని నా అభిప్రాయం, అస్సాంను వదలిపెట్టకుంటే ఈ సారి హత్యచేస్తాం అని బెదిరించడం చేశారు" అంటాడు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బరిహా.

గౌహతి దహనకాండ జరిగిన తీరుచూస్తే విషయాలు వివిధ రకాలుగా వూహించే అస్సాంకు ఏర్పడింది. గుంపులు బజార్లపై పడేముందు పెద్ద బోర్డు పైకి తెగిపోయాయి. పిచ్చుళ్ళకి సంబంధాలు వచ్చినట్టైనాయి. పెట్రోగ్రాం తీగలు తెగిపడినాయి. ఒకేసారి అరడజను కంటే ప్రాంతాల నుంచి దాడులు ప్రారంభించబడినాయి. అంటే ఇది ఏదో కాక్రాలిక ఆవేశంతో జరిగింది కాదని. ఒకపథకం ప్రకారం నిపుణులైన విధ్వంసకారులు పడిపిన తర్వాతనే అంతటా వేయడానికి అస్కారం వుంది.

భారత దేశాన్ని రెండుగా చీల్చినప్పుడే అస్సాం తమ ప్రాంతమని పాకిస్తాన్ పట్టుపట్టి విఫలమైందని. అనాటి నుంచి నేటికి 30 లక్షల మందిని తూర్పు పాకిస్తాన్ నుంచి ఎగుమతిచేసి అస్సామును తారుమారు చేస్తున్నారని. ఈ కుట్రకు వెనుక ఇప్పుడు చైనా నీడహస్తం తొడయిందని వూహించేవారు లేకపోలేదు.

అస్సాంలో ఇప్పటికి రెండు పోట్రవధుత్వాలు. రెండు తిరుగుబాటు సైన్యాలు పని చేస్తున్నాయి. నాగ, మిజో జాతులు, వీటిలో చైనా పాకిస్తాన్ ప్రత్యక్షంగాలు వున్నట్టయితే రహస్యమేమి కాదు. ఈ మధ్యన లచిత్ సేన పేరుతో ఒక రహస్య సేన ఏర్పడి ఎక్కడ చెప్పుకుండనేవి కూడా రహస్యం కాదు. ఈ సేన "అస్సాం అస్సాం వారికి, భారతీయులారా వెళ్ళిపోండి" అనే కరపత్రాలు, వాల్‌పోస్టర్లు పంపిణీ తంగా వేస్తున్నదని, ఇటీ భారతీయత్వాన్ని రేపు కొట్టడానికి అస్సామీయులపై దాడులు పాగించడం దిని కార్యక్రమమని తెలుస్తున్నది.

ఇది కాలంలో అస్సాం ప్రభుత్వ భవనాన్ని పద గొట్టడానికి రెండుసార్లు బాంబులు ప్రేల్చడం, అవి విదేశ బాంబులు కావడం గమనిస్తామని విషయజ్ఞులంటున్నారు. ఒక్క గౌహతిలో నే కాకుండా, షిల్లాంగ్, దిబ్రూగఢ్ పట్టణాలలో నే కాకుండా అరణ్య ప్రాంతాలలో భూముల ఆక్రమణ ఈ కార్యక్రమాలకి తొందరబడడం, అస్సాం ప్రజలు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలతో బ్రతకాలంటే భారతదేశం నుంచి వేరుపడి స్వతంత్ర దేశం కావాలనే తత్వాన్ని బహిరంగంగానే సభలలో బోధించడం జరుగుతున్నది.

మొదటి తత్వం వీపాకు ముప్పుద్వారమ, భారతదేశ ఈశాన్య సరిహద్దులలో ఒకవైపు రైల్వే కేంద్రమైన లేక పూర్తికు కూడా ప్రాకిందగలిగారు. ఈ పద్ధంగా నా గతేగ ఒక పైపు, మిజోలేగ మరొక పైపు ఆయుధాలతో విధ్వంసకాండ సాగిస్తూ భారత దేశంతో విడదీ పోయే స్వేచ్ఛ కావాలని కోరుతుంటే, ఇప్పుడు అస్సాంకి స్వాతంత్ర్యం కావాలని. అస్సాం భారతదేశంలో భాగం కాదనే తత్వం మరొకటి తలెత్తడం, వీటన్నిటి వెనుక చైనా-పాకిస్తాన్ గుప్త హస్తాలు లేవనడానికి వీలులేని సమాచారం, సందర్భసాక్ష్యాలు జరుగుతుండడం చాలా తీవ్రమైన విషయం.

గత చైనా దండయాత్ర కాలంలోను, 1965లో పాకిస్తాన్ దండయాత్ర కాలంలోను అస్సాం జాతీయ స్వాతంత్ర్యావేశంతో దేశ సంతతిలో పాటు సాహసోపేతంగా నిలబడింది. కాని, ఇంత కొంతకాలంలో ఇట్టి ఏకరీతైన పోరాటంకు అస్సాం గురికావడం ఆశ్చర్యకరమైన విషయం.

అస్సాం, అటు బ్యాంగ్లాదేశానికు, ఇటు తూర్పు పాకిస్తాన్‌కు సరిహద్దులు భారత దేశంతో ఒక్కచిన్న లింక్ తప్పఇతర భూ సంబంధం లేని ప్రాంతమని గ్రహించితే పట్ట ... పరిణామ పోకడలు అతి ప్రమాదకరమైనవని చైనిక నిపుణులు వూహించడంలో అతిశయోక్తిలేదు. అస్సాం పరిస్థితిని అదుపులో పెట్టడానికి ప్రత్యేక శక్తులేమంటున్నవి ప్రభావం నుంచి ప్రజలను వేరుచేసి. దూరదేశంలో ఒకే కేంద్ర భావం భావించేట్టు చెయ్యడం తక్షణ సమస్య అవుతున్నది.

దక్షిణాదిలో పార్లమెంటు సమావేశ ప్రతిపాదన

శ్రీ బ్రహ్మానందరెడ్డి హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4 — సంవత్సరానికి ఒకసారి దక్షిణాదిలో పార్లమెంటు సమావేశం జరపాలని ప్రతిపాదనలపట్ల ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హర్షం ప్రకటించారు.

హైదరాబాద్‌లో ఈ సమావేశం జరపాలని తాయని సూచించారు.

పార్లమెంటులో వున్న అవధికార తీర్మానాన్ని అయిన దృష్టికోణంగా, హైదరాబాద్‌లో సమావేశం జరపడానికి అవసరమైన సదుపాయాలు కల్పించగలమని శ్రీ రెడ్డి చెప్పారు.

హైదరాబాద్‌లో సమావేశం జరపవలసిందిగా ప్రభుత్వం లాంఛనంగా ఆహ్వానించకపోయినా ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ బాపిరాజు గోపాలకృష్ణయ్య సూచించారు.

అసెంబ్లీ సమీపంలో ఆంధ్రకేసరి ప్రకాశం కాంస్య విగ్రహం

25 వ తేదీన ఆవిష్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4— ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం గారి విలువైన కాంస్య విగ్రహాన్ని శాసనసభ సమీపంలోని ట్రాఫిక్ ఐలెండ్‌పై 25 వ తేదీన ఆవిష్కరిస్తారు.

మద్రాసులో చెందిన ప్రముఖ శిల్పి కళాకారుడు నాగన్న, అయన కు మూడు ఆ ఈ విగ్రహాన్ని తయారు చేశారు. శ్రీ ప్రకాశం 1957 మే 20వ తేదీన హైదరాబాదులో అస్తమించారు.

శ్రీ జయచామరాజ వడయార్ చే గోదావరిలో పుష్కర స్నానం

రాజమండ్రి, మార్చి 4—మద్రాసు మాజీ గవర్నర్ శ్రీ జయచామరాజ వడయార్ నిన్న ఇక్కడి పుష్కరిగిరిమాల్ వద్ద గోదావరిలో స్నానం చేశారు.

శ్రీ వడయార్ సింహాచలం అప్పన్నను సందర్శించి, తన తల్లితోపాటు ఇక్కడకు వచ్చారు.

(4 వ కాలంతరువాయి)

యంలో ఏ మంత్రిని మినహాయించవద్దు" అని ఆయన ప్రతిజ్ఞకు హామీనిచ్చారు.

కొన్ని సందర్భాలలో వ్యక్తిగత విమర్శలు చేయవలసివస్తున్నదని. అది తప్పదని శ్రీ బాపిరాజు గోపాలకృష్ణయ్య అన్నారు.

ప్రతి దళితుడు మార్క్సిస్టు కాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి, కమ్యూనిస్టు పార్టీ పక్షనేత శ్రీ గోవిందరావు, శ్రీ కేవుయ్యా, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావులు తేలిపారు. సేమలో మంత్రి ఒక పక్షిన్ని ఒక పరిధిగా. తాను ఏర్పాటుచేసిన పక్షంపట్ల పక్షపాతంతో వ్యవహరించారని విమర్శించారు.

రాజకీయపక్షాలు తమ స్వప్రయోజనాల కొరకు ట్రేడ్ యూనియన్‌లలో జోక్యం పనుకొంటున్నారు మంత్రి శ్రీ లక్ష్మీనరసింహం విమర్శించగా అది రాజకీయపక్షాల కార్యక్రమమని శ్రీ టి. నాగిరెడ్డి చెబుతూ, వర్గాలతీతంగా వుండవలసిన మంత్రి ట్రేడ్ యూనియన్‌లలో తన సొంత గ్రూపులను ఎందుకు ఏర్పాటు చేసుకొంటున్నారో ఆశ్చర్యకరంగా వున్నదని అన్నారు. మంత్రి తన పదవిని దుర్వినియోగం చేస్తున్నారని కూడా ఇయన ఆరోపించారు.

అప్పుడు స్పీకర్ జోక్యం చేసుకొని ఒక వ్యక్తి మంత్రి అయినంత మాత్రాన రాజకీయ సంబంధాలను కోల్పోతారని అన్నారు.

సభ్యులు లేవనెత్తిన ప్రతి అంశానికి జవాబు చెప్పవలసిన అవసరం లేదని. వాటిని గురించుకొనాలని మంత్రికి స్పీకర్ సలహా యిచ్చారు.

అవరణలో చిక్కులువున్న దృష్ట్యా అన్ని తరగతులలాను ఉద్యోగాలకోసం ఒక ఎక్సిలెంట్ పేర్లను సమాదు చేసుకొనడం సాధ్యపడదని మంత్రులు అన్నారు.

వార్తా విత్రికలు పేజీ బోర్డు విస్తారములను అమలు జరపకపోవడాన్ని గురించి మంత్రి ప్రస్తావిస్తూ నాన్-వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలు పెంచాలని వార్తాపత్రికల యజమానులు ప్రతిపాదించుకు కూడా బాగుంటుందని. వారు ఇప్పుడు అవిపారసులను అమలు జరపకపోవడం ఆశ్చర్య కరమని మంత్రి అన్నారు. అవిపారసులు అమలు జరిపేట్టు ప్రభుత్వం చర్యలు గైకొనగలదని శ్రీ లక్ష్మీ నరసింహ ఏమీ చెప్పారు.

చర్చ వివరాలు

అంతకు ముందు చర్చ సందర్భంలో సి. పి. ఐ. నాయకుడు డాక్టర్ టి. ఎస్. మూర్తి మాటాడుతూ ప్రత్యేక కాంగ్రెసు కమిటీ అధ్యక్షుని నమస్తున్న ఒక వార్తా పత్రికలో నిలువు పర్కింగ్ జర్నలిస్టులను ఎట్టికారణాలు చూపకుండా విన్న తపేసినదిని అన్నారు. ఇంతవరకు అదర్శప్రాయంగా వుండవలసిన పంక్తి అటి చర్యలకు పాల్పడడం ఆశ్చర్యకరమని అన్నారు.

"కంచే చేనుమేస్తే ఎలా అర్థమవ్వాలి" అని డాక్టర్ మూర్తి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంచే సిల్కు మిల్లుల స్వాధీనం

తగు సమయంలో జరగగలదని అసెంబ్లీలో కార్మికమంత్రి వెల్లడి

కొండా లక్ష్మణ్ ట్రేడ్‌యూనియన్ వివాదాలలో జోక్యం చేసుకుంటున్నారని పలువురి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 4—

రాష్ట్రంలోని సిల్కు మిల్లులను తగు సమయం ఆసన్నమైనప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందని. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో కలదని కార్మిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

కనకాల పద్దులపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ దుకాణం పట్టాన్ని బచ్చితంగా అమలు జరిగేట్టు కూడదానికి ఒక వ్యాయాధికారిని నియమించాలన్న ప్రతిపాదనపై హైకోర్టుతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకున్నట్టు అయన తెలియ జేశారు.

మంత్రి సమాధానం తర్వాత అసెంబ్లీలో కొన్ని తీర్మానాలు వుంటేని తిరస్కరించి ఎద్దులను ఆమోదించింది.

సమాధానంచెప్పడానికి మంత్రికి దాదాపు గంటసేపు పట్టింది. అయన సమాధానం చెబుతున్నంతసేపు అయనకు ప్రతిపక్ష సభ్యులకు మధ్య మాత్రమేగాక, కాంగ్రెసు సభ్యులకు, ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ జి. సంజీవరెడ్డితో కూడా తీవ్ర వాగ్వివాదం జరిగింది.

ట్రేడ్ యూనియన్ వివాదాలలో మంత్రి జోక్యం చేసుకొంటున్నారని అతివాద, మితవాద కమ్యూనిస్టులు, శ్రీ జి. సంజీవరెడ్డి విమర్శించారు.

స్పీకర్ సలహా

స్పీకర్ వి. వి. సుబ్బాయిడు ఒకదశలో జోక్యంచేసుకొని, ఈ ఆరోపణలను తీవ్రంగా తీసుకొనవలదని మంత్రికి, వ్యక్తిగత విమర్శలన్నాయికి దిగవలదని ప్రతిపక్ష సభ్యులకు సలహాయిచ్చారు. "ప్రభుత్వాని తీవ్రంగా విమర్శించండి, విమర్శించే ప...

(మిగతా 7 వ కాలంలో)

డెల్టా ప్రాంతంలో ప్రత్యేక లెవి

ముఖ్యమంత్రి వివరణ

ఏలూరు, మార్చి 4— వరద నివారణ చర్యలను చేపట్టడానికి వీలుగా కృష్ణా గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని డెల్టా ప్రాంతాలలో దాదాపు 25 లక్షల ఎకరాలపై ప్రత్యేక ఎస్సెస్సిడిలు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

నిన్న ఇక్కడ ఒక పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి ఆ సంగతులు చేపట్టడానికి ఇదొక్కటే మార్గమని చెప్పారు

ఈ లెవి శేవలం అయిదు లేక ఆరేళ్ళ వరకు మాత్రమేనని అయన తెలియజేశారు.

శ్రీ శ్యామ్‌నాథ్‌కు లోకసభలో జోహార్లు

న్యూఢిల్లీ, మార్చి 4— మొన్న మరణించిన రైల్వే శాఖ మాజీ ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్‌కు లోకసభ నేడు శ్రద్ధాంజలి ఘటించింది.

శ్రీ శ్యామ్‌నాథ్‌కు స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జోహార్లు అర్పిస్తూ, మూడవ లోకసభలో అయన ప్రముఖ పద్యాలు, రాజధానులో ప్రముఖ నాయకుడని పేర్కొన్నారు.

శ్రీ శ్యామ్‌నాథ్‌కు జోహార్లు అర్పిస్తూ, సభలో వివిధ పక్షాలకు చెందిన ప్రతినిధులు ప్రసంగించారు. ఆ తర్వాత సమావేశం మౌనం పాటించడం ద్వారా సభ్యులు శ్రీ శ్యామ్‌నాథ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు.

స్వాతంత్ర్య పోరాటంలో శ్రీ శ్యామ్‌నాథ్ ప్రముఖపాత్ర నిర్వహించారని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

దశలవారీ సైకిల్ టైర్లు, ట్యూబుల ఉత్పత్తి

ఈ ఏడాది గణనీయంగా పెరగగలదని మంత్రిహామీ

న్యూఢిల్లీ, మార్చి 4— దేశంలో సైకిల్ టైర్లు, ట్యూబుల ఉత్పత్తి పెంచడానికి ప్రభుత్వం గైకొన్న తర్కలవల్ల ఈ ఏడాది అవసరాల మేరకు టైర్లు, ట్యూబులు లభ్యం కాగలవని పారిశ్రామిక అభివృద్ధిశాఖ మంత్రి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు

చేనేత రంగానికి ధోవతులు, చీరెలు

కేటాయింపుకు చర్యలు గైకొనగలమని రాష్ట్రమంత్రి శ్రీ సిద్దారెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, మార్చి 3—

చేనేత పరిశ్రమను సంరక్షించుటకుగాను ఇతర రాష్ట్రాల మిల్లులలో మర మగ్గాలపై ఉత్పత్తి అయ్యే చీరలు, ధోవతుల దిగుమతులను నిషేధించుటకు కేంద్ర ప్రభుత్వం సత్వర చర్యలు గైకొనాలని, లేనియెడల రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు గైకొనడానికి ఆలోచించగలదని రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి శ్రీ శేషం సిద్దారెడ్డి నేటి మంత్రి ఇక్కడ తెలియచేశారు.

14వ అఖిల భారత చేనేత సప్తాహాన్ని రాష్ట్రమంత్రి ప్రారంభిస్తూ రాష్ట్రంలో వ్యవసాయం తరువాత చేనేత పరిశ్రమ ద్వితీయ స్థానాన్ని ఆక్రమించిందని, అయిదు లక్షల కుటుంబాలకు జీవనోపాధి కలిగిస్తున్నదని 25 లక్షల జనాభా ఈ వృత్తిమీద ఆధారపడి వున్నారని అన్నారు.

నేత పరిశ్రమ అనాది నుంచి వున్నదని బ్రిటిష్ ప్రభుత్వ హయాములో పోషణ తగ్గిందని అన్నారు. ఏ దేశం అభివృద్ధి చెందినా ప్రజానీకానికి నివాసాన్ని కల్పించాలని, నేత పరిశ్రమను అభివృద్ధి పరిచిన గాంధిజీ ఖాది ఉద్యమాన్ని చేపట్టారన్న మంత్రి అన్నారు.

వేం వృత్తిని నిర్లక్ష్యం చేయడం నుంచి కాపాడి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఈ వృత్తి పట్ల ఆసక్తి చూపిస్తూ తగిన రీతిగా జీవనోపాధి కల్పించి, జీవన ప్రమాణాలు పెంచడానికి అలోచించాలని అయన తెలిపారు.

మిల్లు చీరెలు - ధోవతులపై ఆంక్షలు

చీరలను ధోవతులు ఉత్పత్తి చేసే పరిశ్రమకే కేటాయించి మిల్లుల ఉత్పత్తిని నిషేధించాలని. ఈ విషయం ముఖ్యమంత్రి అంగీకరించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని అన్నారు. నేత పరిశ్రమ దక్షిణ రాష్ట్రంలో అధికమని. ఈ విషయాన్ని కేంద్రం అంతగా పట్టించుకోవడం లేదని అన్నారు. కేంద్రం సమస్యను సరిగా ఇప్పటికైనా అర్థంచేసుకొని పరిష్కరించకపోతే ఆందోళన తప్పదని అయన హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వం తగు తర్ఫీదును కొనకపోతే రాష్ట్రప్రభుత్వం ఇతర రాష్ట్రాల నుంచి చీరలు, రోవతులను నిషేధించి చేనేత పరిశ్రమ నశించకుండా చూడాలని శ్రీ సిద్దారెడ్డి అన్నారు.

అర్థిక సహాయం - సమయాన్ని ప్రస్తావించి 15 కోట్ల రూపాయలు పెట్టుబడి వుంటే కాని పరిశ్రమ అభివృద్ధి కాదని ప్రస్తుతం రెండు కోట్ల రూపాయలు మాత్రమే. ధన సహాయం చేస్తున్నారని, రిజిస్ట్రేషను ద్వారా కుల ప్రభుత్వం తగిన సహాయం చేయాలని అయన తెలియచేశారు.

ఎగుమతుల విషయం ప్రస్తావించి అమెరికా, ఇంగ్లండు దేశాలలో మన చీరలు నిధిలిగా అమ్ముడుపోతున్నాయని తగిన ఎగుమతి పౌకర్యాలను కేంద్రం కలుగజేసి నేత పరిశ్రమను ఇతోధికంగా అభివృద్ధి పరిచాలని అయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం చేనేత సహకార సమస్యలను కేంద్ర మంత్రుల దృష్టికి తీగలనని నాయకులతో వ్యవహరించుటకు ప్రయత్నం చేయబడింది నేత సమస్యల పరిష్కారానికి తాము తగిన కృషి చేయగలమని అయన హామీ ఇచ్చారు.

శ్రీ ప్రకాశం కొటయ్య అధికారిగ చేనేత కార్యకులను, అయన తన జీవితాన్ని చేనేత పరిశ్రమకే అంకితం చేశారని అయన. పార్టి మెంటు సభ్యుడుగా వుండవుంటే సమస్యలు త్వరితగతిన పరిష్కారమై వుండేవని మంత్రి అన్నారు. చేనేత సహకారం ప్రజలను ఎక్కువగా ఆకర్షించి నవి ప్రజల సమస్యలను అర్థంచేసుకొని. ఇతోధికంగా సహకారాన్ని అందచేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

తొలుత శాసనసభ్యుడు శ్రీ అక్కల కోటయ్య జాతీయపతాకావిష్కరణ చేశారు.

శ్రీ దామర్ల రమాకాంతారావు సభకు అధ్యక్షత వహిస్తూ ఈ సంవత్సరం ప్రభుత్వం ఏ పద్ధతియు సహాయం చేయక పోయినా ఆంధ్ర చేనేత సంఘం అధ్యక్షాన ఈవిధ్యాహంపరిపాలనలేదని, సహాయాన్ని నిర్వర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం అని సభలందినందుకు కృతజ్ఞత తెలియచేశారు.

శ్రీ చట్టా పెదబంకటయ్యామి స్వాగత ఎన్యాసం చేస్తూ గం నలకు బంగులా లలో ఉన్నవారు శ్రీ బుర్రా సుబ్బారావు దక్షిణ రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం చేనేత పరిశ్రమ సమస్యలు విచారించడం జరిగినదని. ఉన్నవారు సమస్యలను సానుభూతితో పరిష్కరించడానికి పూనుకొనగలరని తెలియజేశారని అన్నారు.

తానని సభ్యులు డాక్టర్ టి. వి. ఎస్. దరమలింగారావు చేనేత ప్రదర్శనను పారం భోత్సవం చేశారు.

శ్రీ అమరావతి వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

పశ్చిమగోదావరి జిల్లా అకాడమీ సభ్యులు భరతనాట్యం ప్రదర్శన ఇచ్చారు.

ప్రజ్వలయిన లైబ్రరియన్ ఆయి. టాంకర

పాలీఆమెరికన్ మార్చి 3— శ్రీ లిబ్రరియన్ అయిన టాంకర్ నేడు (12వ తేదీ) ఉన్నట్లు నేడు ఉదయం రేవు ముఖద్వారంలో దారుణంగా ప్రజ్వలయినట్లు.

లండన్‌లో రెండు ప్రేలుడు సంఘటనలు

జర్మన్, స్పానిష్ ఎంబసీలకు కూడా నష్టం

లండన్. మార్చి 3— రెండు ప్రేలుడు సంఘటనలలో నే డిక్కడ అమెరికన్ మిలటరి అధికారుల క్లబ్బు ఎత్తిమ జర్మనీ స్పానిష్ రాయబారి కార్యాలయాలకు నష్టం సంభవించింది.

ఈ ప్రేలుడు సంఘటనలలో ఎవ్వరూ గాయపడలేదు.

మాంఘీర్ వద్ద గంగానదిలో "బడబాగ్ని"

పాట్నా, మార్చి 3— మాంఘీర్ పట్టణం వద్ద గంగానది కట్ట పొడవునా 150 గజాలదూరం మేరకు నేటి మధ్యాహ్నం ఒంటి గంటకు అగ్ని జ్వాలలతో నిండిపోయినట్లు ఇక్కడ అందిన అధికార వార్తలు తెలుపుతున్నవి.

సుమారేడి హాట్ నుంచి కాపరిడి హాటి వరకు నిన్న ఉదయం నుండి ఏదో ఒక పేరమైన పనుపువున్నట్లు ఎముకు ఎడ్డాలం నదిలో తేలియాడుతున్నది. నేటి మధ్యాహ్నం ఇక్కడ ఉచితంగా మంటలు లేచాయి

కాపరిడి హాటికు సమీపంలో వున్న మాంఘీర్ వాటర్ వర్క్సు పంపింగ్ స్టేషనికు కూడా నిప్పు అంటుకొన్నది. ఫలితంగా నేటి మధ్యాహ్నంనుంచి పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం కలిగింది. భూమ్ నిలింద్రల్ పాయంతో తుదకు పంపింగ్ స్టేషనులోని అగ్నిజ్వాలలను అదుపులో కి తెచ్చారు.

నదిపై తేలియాడుతున్న పనుపు పట్టుని ఎదార్థాన్ని పరిశీలించవలసిందిగా పెట్రోలు శుద్ధికర్మాగారం అధికారులను మాంఘీర్ జిల్లా మేజిస్ట్రేట్ కోరారు.

పెట్రోలును సరఫరా చేసే గొట్టాలు ప్రమాదంగా వున్నాయో లేవో చూడవలసిందిగా వారిని కోరడం జరిగింది.

మాంఘీర్ సబ్ డివిజనల్ ఆఫీసర్ వెంట జిల్లా మేజిస్ట్రేట్ నేడే ప్రాంతాన్ని పరిశీలించి ఎక్కి ఎరిశలించారు.

రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ ఎం. ఎ హసీం కూడా పెంటనే మాంఘీర్‌కు ప్రమాణంలో బయలుదేరి వెళ్ళారు.

ఈ ప్రేలుడు సంఘటనలో ఎవ్వరూ గాయపడలేదు.

జాతీయ సమైక్యత పరిపక్షణకు చర్యలు

అఖిలపక్ష సమావేశంలో ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ. మార్చి 3—

ఎటి పరిస్థితిలోనైనా జాతీయ సమైక్యతను పరిరక్షించాలని, అఖిల ఎక్ష జాతీయ సమైక్యతా పరిరక్షిణ మహాసభలో ఈ మేరకు ఏకాభిప్రాయం వ్యక్తమయింది.

ఈ సమావేశంలో పార్లమెంటు సభ్యులు కూడా పాల్గొన్నారు. భాషా, ప్రాంతీయ ఏకేదాల దృష్ట్యా నేడు జాతీయ సమైక్యత పరిరక్షిణ తక్షిణ అవశ్యకతగా జనసంఘం నాయకులు శ్రీ బలరాజ్ మధోక్ అన్నారు. ఇతరదేశాల ప్రజలు ఈ అశయాన్ని వాడిందారని, మనం ఎందుచేత దానిని సాధించలేమని అయన ప్రశ్నించారు.

కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు పి. ఎం. థోర్డియా ప్రసంగిస్తూ, త్వరితగతి పారిశ్రామికీకరణతో నగరప్రాంతాలలో కులతత్వం కొంతవరకు తగ్గినదని. అయితే గ్రామీణప్రాంతంలో హెచ్చుగా వుందని అన్నారు.

కులతత్వం రాజకీయ రంగాన్ని కూడా కలుషితం చేస్తున్నదని శ్రీ రామారెడ్డి అన్నారు.

డాక్టర్ ధరమ్‌వీరకాశ్ మాట్లాడుతూ హింసాయుత చర్యలు, ప్రజాస్వామ్యం ప్రక్క ప్రక్కన కొనసాగలేవని అన్నారు. కమ్యూనిస్టుల వైఖరిని అయన విరమించారు.

"సర్వత్రిదరి, ఇతర ప్రాంతాలలోని సంఘటనలను ఈ దృష్టితో పరిశీలించాలి" అని అయన అన్నారు.

భాషా సమస్య

పరిష్కారంపై శ్రీ కామరాజ్ ఆశాభావం

మదురై, మార్చి 3— భాషా సమస్య విషయంలో అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనడం సాధ్యపడగలదని మాజీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ నేడిక్కడ జాతీయ విద్యార్థి తమిళం అభివృద్ధి మండలి మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ సమస్యపై చర్చిని ప్రదర్శించాలని శ్రీ కామరాజ్ విజ్ఞప్తి చేశారు.

డి. ఎం. కె. ప్రభుత్వాన్ని కూల్చాలని డాక్టర్ కేంద్రం తొక్కిసలాటలు జేసుకొనగలదనే అపోహకు ఆస్కారం లేదని అయన అన్నారు.

"భాషా సమస్యపై కేంద్రం తొక్కిసలాటలు చేసుకొనదు, కేంద్రం తొక్కిసలాటలు చేసుకొన్న ఎక్కడో నేను అట్టి ధర్మము పరిగణించలను. మీకు (డి.ఎం.కె) ఎట్టి భయం అవసరంలేదు" అని శ్రీ కామరాజ్ హామీనిచ్చారు.

థానాజిల్లా గ్రామంలో పోలీసుల కాల్పులు

బొంబాయి, మార్చి 3— థానాజిల్లాలోని జాయ్ గ్రామంలో దొంగ బంగారాన్ని పట్టుకొనడానికి వెళ్ళిన కస్టమ్స్ అధికారులపైనను, పోలీసుల బృందంపైనను ఒక గ్రామస్థుల బృందం దాడిచేయగా, పోలీసులు కాల్పులు జరిపారు.

ఈ కాల్పులలో ఇద్దరు వ్యక్తులు మరణించారు.

గ్రామస్థులనుంచి పెద్ద మొత్తంలో దొంగ బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే దాని విలువ ఎంతవుంటుందో వివరాలు తెలియరాలేదు.

జాయ్ గ్రామం ఇక్కడకు 140 మైళ్ళ దూరంలో వున్నది.

కల్యాణిలో బాష్పవాయు ప్రయోగం

67 మందికి గాయాలు

నాసిక్ మార్చి 3— నాసిక్ జిల్లాలోని ఒక కాలేజీ కేంద్రమైన కల్యాణిలో ఎన్నో పోలీసులకు, ప్రజలకు మధ్య జరిగిన సంఘర్షణలో 67 మంది గాయపడ్డారు వారిలో 30 మంది పోలీసులు.

పోలీసుల బాష్పవాయువును ప్రయోగించడం తుదకు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

రాష్ట్రంలో కొత్తగా జెయిళ్ళ నిర్మాణం

అసెంబ్లీలో మంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4— రాష్ట్రంలో జెయిళ్ళ నిర్మాణానికి పారిశ్రామిక రంగం నుంచి 43.12 లక్షల రూపాయలను మళ్ళించడానికి ప్రభుత్వం సంకల్పించినట్టు నేడు అసెంబ్లీలో మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ ప్రకటించారు.

జెయిళ్ళ శాఖకు 35 లక్షల ఖర్చును మంజూరు చేయాలన్న దిమాండును తిరస్కరిస్తూ తన శాఖ తలపెట్టిన ఎనిమిది అంశాల కార్యక్రమాన్ని మంత్రి వివరించారు.

రాష్ట్రంలో పలుచోట్లగల అటు ఐయిలు జెయిళ్ళలో నత్తిదిలచేత చేయించిన ఉత్పత్తి కృషి గురించి పేర్కొంటూ, జెయిళ్ళలో ఉత్పత్తి అయ్యే వస్తువుల అమ్మకం ద్వారా 19.75 లక్షల రూపాయలను జెయిళ్ళ శాఖ తన వనరులతోనే సమకూర్చిందని మంత్రి చెప్పారు.

నల్గొండ జిల్లాలోని దేవరకొండ అటవీ ప్రాంతంలో తిరిగి జనవరి 16 వ తేదీన మూసివేసినట్లు అయన చెప్పారు.

ఈ శిబిరానికి చెందిన 400 మంది ఖైదీలు నాగార్జున సాగర్ ఎడమ కాల్వలో ఓకటన్నర మైళ్ళ భాగాన్ని త్రవ్వే కార్యక్రమాన్ని పూర్తిచేశారని అయిన అన్నారు.

ఖైదీలకు అదనపుయిలు పౌకర్యాలను కల్పించి, వేతనాలు చెల్లించనప్పటికీ, ఈ శిబిరం ద్వారా 3,22,000 రూపాయల ఆదాయాన్ని సంపాదించినది. ఖైదీలు ఉత్పత్తి కార్యాన్ని పాల్గొనేందుకు క్రింపటి ఆగస్టులో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంలో 316 మంది ఖైదీలను గడువు పూర్తి కాక ముందే విడుదల చేశామని అయిన తెలిపారు.

అనంతపురంలోని అగ్రికల్చరల్ కాలనీలో వివసాయదారులు అధికులు వ్యవసాయ దారులని. వారికి సాంద్ర వ్యవసాయంలో శిక్షణనిచ్చే విధి త్రం కాలనీలో ఈ ఏడాది నుంచి మరిన ఎంటలకు చెందిన ఆదర్శ క్షేత్రాలను ఏర్పాటు చేయాలని, గొర్రెల పెంపకం కేంద్రం, కోళ్ళ పెంపకం కేంద్రాలను కూడా ప్రారంభించాలని సంకల్పించినట్టు మంత్రి తెలియచేశారు.

మౌలాలీ వద్దనున్న అగ్రికల్చరల్ కాలనీని, పశ్చిమ ఎడవడిక గల కొంత మంది ఖైదీలు తమ కుటుంబాలతో సహా నివసించడానికి వినియోగించాలని సంకల్పించినట్టు కూడా మంత్రి వెల్లడించారు. ఈ ఖైదీలు అక్కడి భూమిలో వ్యవసాయంచేసి, దానిపై వచ్చే ఆదాయంతో తమ జీవనాన్ని గడుపుకొంటారు.

ఈ కాలనీలో ఒక పాడి పరిశ్రమ కేంద్రాన్ని కోళ్ళపెంపకం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించడం జరిగిందని, సహకార వ్యవసాయ క్షేత్రం నమూనాలో ఈ మొత్తం శిబిరాన్ని నిర్వహించాలని సంకల్పించారని మంత్రి చెప్పారు.

వ్యవసాయం ప్రాతిపదికగా గల కార్యక్రమంపై రాష్ట్రంలో ఎక్కువగా అటు ఐయిలు జైళ్ళను ప్రారంభించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి స్పష్టంచేశారు.

తమ శాఖకు చెందిన ఎనిమిది అంశాల భావి కార్యక్రమంలో, పరంగల్లు, రాజమండ్రి జిల్లాలలోని సెంట్రల్ జైళ్ళలో ద్వితీయ శ్రేణి ఖైదీల ప్రవేశపెట్టడం, హైదరాబాద్, వరంగల్ జిల్లాలలోని సెంట్రల్ జైళ్ళలో ద్వితీయ శ్రేణి ఖైదీల ప్రవేశపెట్టడం, వస్తువుల ఉత్పత్తి విభాగాలను ప్రారంభించడం, రాజమండ్రి సికింద్రాబాదులలో రెండు అల్యూమినియం ఫ్యాక్టరీలను ప్రారంభించడం మున్నగు పథకాలు చేర్చబడినట్టు మంత్రి వివరించారు.

తానొకటి తలస్తే...

రోమ్, మార్చి 3— నే డిక్కడ ఒక కారులో ఒక సీసాలో వున్న నాలుగు చిన్న చేపలను ఒక దొంగ అపహరించాడు.

ఈ చేపలు దక్షిణ అమెరికాలో వుండే మిక్కిలి ప్రమాదకరమైన కావిలా చేపలని, వాటిని పట్టుకొనడంకోసం ఎవరైనా సీసాలో చేయిపెడితే అతడు తన చేతిని కోల్పోగలడని తెలుపుతూ వాటి యజమాని నేడు వార్తాపత్రికల ద్వారా ప్రకటన చేశాడు.

అన్నామలై యూనివర్శిటీ విద్యార్థుల సమ్మె విరమణ

అన్నామలైనగర్. మార్చి 3— ఒక విద్యార్థి విషయంగా ప్రవర్తించిన ఒక ప్రొఫెసర్. ఒక లెక్చరర్‌పై తగు చర్య గైకొనాలని కోరుతూ గత 15 రోజులనుంచి సమ్మె సాగిస్తున్న అన్నామలై యూనివర్శిటీ విద్యార్థులు రేపటి నుంచి తరిగి క్లాసులకు హాజరు కావాలని నేడు నిర్ణయించుకొన్నారు.

ఆ ప్రొఫెసరి రాజీనామా చేశారని, లెక్చరర్ క్షమాపణ చెప్పుకొన్నారని పైస్థాయిలో శ్రీ పి. చంద్రారెడ్డి ప్రకటించినందున విద్యార్థులు తమ సమ్మెను విరమించాలని అర్థయించుకున్నారు.

నల్ల సముద్రంలో భారత నౌక పూర్తిగా ధ్వంసం

బొంబాయి మార్చి 4— డుమేనియా లోని కాన్‌స్టాంటా సమీపాన నల్ల సముద్రంలో భారత ప్రభుత్వ నౌక వాణిజ్య సంస్థకు చెందిన "ఉజ్జయిని" నౌక మార్చి ఒకటవ తేదీన విచ్ఛిన్నమైనట్టు నేడు ఇక్కడికి అందిన సమాచారం తెల్పుతున్నది.

సరకును తీసికొని వెళుతున్న నౌక ఒడ్డుంటట్టినట్లు తీవ్రమైన సత్తం వాటిలగలదని రాసిస్తున్నట్టు ఈ నౌక నుంచి అందిన లాలి సమాచారాన్ని బట్టి తెలియవచ్చింది.

కాని ఆ నౌకకు చెందిన మాస్టరునుంచి శాఖాగా అందిన సమాచారం ప్రకారం నౌక పూర్తిగా ధ్వంసమైనట్టు నౌకలోని మొత్తం 60 మంది ఉద్యోగులలో ఆరుగురు తెలియని ఒక్కరు మినహాగా అక్కడి వారందరు సురక్షితంగా తప్పించుకొని కాన్‌స్టాంటా రేవుకు చేరుకున్నట్టు తెలుస్తున్నది.

ఈ నౌక రెండుగా విడిపోయినట్టు అది పూర్తిగానష్టమైనట్టు ఇక్కడి నౌకా వాణిజ్య సంస్థ ప్రధాన కార్యాలయానికి చేరిన అనధికార వార్తలు తెల్పుతున్నాయి.

డుమేనియాలోని భారత రాయబారి కార్యాలయం నుంచి అధికార పూర్వక ధ్రువీకరణ కోసం వాణిజ్య సంస్థ ఎదురు చూస్తున్నది.

మద్రాసు అసెంబ్లీలో తెలుగులో ప్రసంగం

కాంగ్రెసు సభ్యుని అభ్యంతరం

మద్రాసు, మార్చి 4— స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ వి. వెంకటస్వామి నేడు మద్రాసు అసెంబ్లీలో తెలుగులో ప్రసంగించడంపట్ల కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. వినాయకం అభ్యంతరం తెలిపారు.

శ్రీ వెంకటస్వామి మద్రాసు - ఆంధ్ర సరిహద్దులో వున్న హోసూర్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు.

శ్రీ వినాయకం పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుతూ సభ్యులు తమిళం, హిందీ లేదా ఇంగ్లీషులో మాత్రమే మాట్లాడాలని నిబంధనలలో పేర్కొన్నట్టు తెలిపారు.

అధ్యక్ష స్థానంలో వున్న డిప్యూటి స్పీకర్ శ్రీ పుంజారి గోవిందన్ మాట్లాడుతూ సభ్యుడు తన మాతృభాషలో మాట్లాడడానికి తాను అనుమతిస్తానని. అయితే తన్నవరం గంపారాంతాన్ని రాష్ట్రం గుర్తించిన భాషలో సభా రికార్డుల కోసం యిస్తారని తెలిపారు.

నల్లిక్ వద్దున్న శాఖా మంత్రి శ్రీ ఎం. కరుణానిధి మాట్లాడుతూ రూలింగ్‌ను పునః పరిశీలించాలని అధ్యక్షులకి విజ్ఞప్తి చేశారు. సభలవారికి అర్థం కాని భాషలో ప్రసంగించడానికి సభ్యుని అనుమతించిన ఎడలో ఆ సభ్యుడు ఇష్టమున్న రీతిలో వ్యాఖ్యానించే అవకాశం వుందని అన్నారు. తమిళం, లేదా ఇంగ్లీషు భాషలలో మినహా మిగిలిన భాషలలో ప్రసంగించ సంకల్పించి నప్పుడు ముందు ప్రసంగం ప్రతిని సభవారికి సమర్పించాలని మంత్రి సూచించారు

రాష్ట్రం గుర్తించిన ఏ భాషలోనైనా సభ్యుడు ప్రసంగించవచ్చునని. అధ్యక్షులు అన్నారు.

గోరా ప్రభృతుల నిర్బంధం

వచ్చే 13 వ తేదీవరకు పొడిగింపు

హైదరాబాద్, మార్చి 4— వచ్చే 13 వ తేదీవరకు సర్వోదయ నాయకులు శ్రీ గోరా, ఆయన సతీమణి. ఆయన కుమారుని డిటెన్షన్ కాల పరిమితిని పొడిగించినట్టు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి నివాస భవనం ప్రాంగణంలోగల పూలమొక్కలన్నీ తూరగాయల మొక్కలను నాటడానికి ప్రయత్నించిన సందర్భంలో శ్రీ గోరాను మరి 11 మందిని అరెస్టు చేయడం జరిగింది

శ్రీ గోరాను ఇతరులను డిటెన్షన్‌లో వుంచడం గురించి ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వి.సి.కె. రావు నేడు అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ విషయం తాను పరిశీలించగలనని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వం మంజూరు చేసినట్టు ముఖ్యమంత్రి తెలియజేశారు.

శ్రీ బద్రి పశాల్‌పిట్టి విమర్శ

పోలీసుల ప్రవర్తనను శ్రీ బద్రి పశాల్ పిట్టి విమర్శించారు. రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితి క్షీణించడానికి, నేరాల సంఖ్య హెచ్చడానికి గల కారణాలను తెలుసుకోవలసిందిగా కోరారు. కొందరు పోలీసు అధికారులపై విచారణ జరిపించడం జరిగిందని. అయితే ఆ అధికారులు ఏ విధంగా శిక్షించబడ్డారో వివరాలు తెలుసుకోవాలని నేడు విన్నయించుకొన్నారు.

ఆ ప్రొఫెసరి రాజీనామా చేశారని, లెక్చరర్ క్షమాపణ చెప్పుకొన్నారని పైస్థాయిలో శ్రీ పి. చంద్రారెడ్డి ప్రకటించినందున విద్యార్థులు తమ సమ్మెను విరమించాలని అర్థయించుకున్నారు.

పోలీసుల అకృత్యాల విషయమై ప్రస్తావించి, పోలీసుల ప్రవర్తనలో కొంత మార్పురావడం అవసరమని అయన సూచించారు. ప్రస్తుత పరిస్థితులను అనుగుణంగా పోలీసు కోడ్‌ను సవరించాలని అయిన కోరారు.

పద్మశ్రీ అక్కినేనికి ఘనమైన వైభవం

హైదరాబాద్ సభలో పలువురి ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4— రాష్ట్రపతి నుంచి "పద్మశ్రీ" అవార్డు పొందిన సందర్భంగా ప్రముఖ తెలుగు సినీనటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావును నిన్న రాత్రి ఇక్కడ జరిగిన ఒక ఉత్సవంలో ఘనంగా సన్మానించారు. శ్రీ అక్కినేని నాగేశ్వరరావు నటనా కౌశలాన్ని ఈ ఉత్సవంలో పలువురు ప్రశంసించారు.

సారథి స్టూడియోస్‌లో నిన్నరాత్రి జరిగిన ఈ ఉత్సవానికి రాష్ట్ర జనసంబంధ శాఖా మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ అధ్యక్షత వహించారు. అక్కినేనికి "పద్మశ్రీ" అవార్డు ఎప్పుడో వచ్చివుండవలసిందని మంత్రి అన్నారు. శ్రీ నాగేశ్వరరావు నటకౌశలాన్ని, గొప్పతనాన్ని గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి చాలా కాలం పట్టిందని అయన అన్నారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ అక్కినేని సమయోచితమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ నటులుగా తనకు లభించిన "పద్మశ్రీ" అవార్డు ప్రాప్తి తమకు ఒక్కరికే కాకుండా, తన సహనటులకు కాలుకులైన పెక్కినీయిస్టులు, డైరెక్టర్, ప్రొడ్యూసర్లకు కూడా దక్కినదని వారి సంయుక్త కృషి ఫలితంగానే తమకా గౌరవమతి లభించడం జరిగిందని అన్నారు.

సినీనటులు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు, శ్రీమతి జమున, శ్రీ పి. పుల్లయ్య, హిందీ నటులు శ్రీ రాజేంద్రకుమార్, శ్రీ ప్రభాకరరెడ్డి ప్రభృతులు శ్రీ నాగేశ్వరరావు నటనా వైదుష్యాన్ని ప్రశంసించారు.

శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు అభినందన సంఘం తరపున స్వాగతపత్రం సమర్పించారు.

సారథి స్టూడియోసకు చెందిన శ్రీ వి.డి. ప్రసాద్ స్వాగతంచెప్పారు. శ్రీ పి పుల్లయ్య వందన సమర్పణ చేశారు.

అమెరికన్ సామానం కూల్చివేత

హాంకాంగ్, మార్చి 4— హానోయ్‌పై దాడిచేసిన అమెరికన్ విమానాన్ని కూల్చివేసినట్టు నేడు అధికార పూర్వకంగా ప్రకటించడం జరిగింది.

హానోయ్ నగరంపై బాంబులు వేసినట్టు ఆరోపించడం జరిగింది.

పోలీసు శాఖ సిబ్బందులలో ఫైర్ సర్వీసుల మినహాయింపు

అసెంబ్లీలో సమర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4— పోలీసు శాఖ సిబ్బందిలో "ఫైర్ సర్వీసులను" చేర్చకపోవడంపట్ల రాష్ట్ర అసెంబ్లీలో నేడు ముఖ్యమంత్రి గట్టి విమర్శలను ఎదుర్కొనవలసి వచ్చింది.

జైళ్ళ శాఖమంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ తొలుత పోలీసు జైళ్ళశాఖల సిబ్బందిని ప్రవేశపెట్టిన తరువాత శ్రీ వాలి శాఖ మాట్లాడుతూ సిబ్బందులలో ఫైర్ సర్వీసులను ఎందుకు మినహాయించారో తెలపాలని ప్రశ్నించారు.

దీనిపై ముఖ్యమంత్రి లేచి అదనపాబాదుగా లెజిస్లేటివ్ సెక్రటరీతోను, గ్యాలరీలో తన పీఠపు ప్రక్కనే కూర్చొన్న అధికారులతోను సంప్రతించిన పిదప ప్రభుత్వ "అగ్నిపై" కూడా ప్రసంగించవచ్చునని సభ్యుల ముఖంతో చెప్పారు.

వెంటనే శ్రీ సి. వి. కె. రావు లేచి, "పోలీసులు కాల్పులు జరిపిన పెక్కు సందర్భాలపై మేము మాట్లాడగలం. అయితే ఇప్పుడు మేము ప్రస్తావించనది అగ్నిమాపక శాఖ గురించి" అని అన్నారు.

ఈ సందర్భంలో "అగ్నిమాపక సర్వీసులు" గురించి ఉదహరించడం హోయినప్పటికీ సభ్యుడు మాట్లాడవచ్చునని ముఖ్యమంత్రి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం రేడియో, సమాచార శాఖ ఉపమంత్రితో శ్రీమతి నందిని శతపథి పుదుచ్చేరి కేంద్ర పరిపాలితమైన సిబ్బంది సాధన సంస్థ మాత్రమే ఇప్పటికీ ఇస్తున్నదని ప్రముఖంగా పని చేస్తున్నట్టు తెలియజేశారు.

ఢిల్లీ తెగతెంపులు

(1 వ పేజీ తరువాయి)

జరుగుతున్నవని విదేశాంగ శాఖ స్టేటుమంత్రి శ్రీ వి. ఆర్. భగత్ చెప్పారు.

బ్రిటన్ వలసల విరోధం విధులను పలువురు సభ్యులు బిరుదంగా విమర్శించారు. ఇది "జాత్యహంకార" చర్య అని వారు ఆరోపించారు.

శ్రీమతి కాకా కేశ్వరి నిన్న మాట్లాడుతూ, ఇటీవల తాము యూరప్‌లో వున్నప్పుడు, తాము బ్రిటిష్ పౌరులైనప్పటికీ బ్రిటన్‌లో ప్రవేశానికి తమకు అనుమతి నిరాకరించడం జరిగిందన్న వ్రాతిపదికపై హేగ్ కోర్టులో తమ కేసును నడపాలని కోందరు ఆలోచిస్తున్నట్టు తమకు తెలియచేశారని తెలియచేస్తున్నదని చెప్పారు.

ఈ విషయాన్ని మానవ హక్కుల సంఘం దృష్టికి తేవాలని కామన్ వెల్త్ సమావేశంలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించాలని పలువురు సభ్యులు సూచించారు.

పరదేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. ఆర్. భగత్ మాట్లాడుతూ, బ్రిటిష్ హైకమిషనరతో ఇటీవల తాము చర్చలు జరిపిన విషయాన్ని ప్రస్తావించారు. ఇండియా వారిని బ్రిటిష్ హైకమిషనర్‌కు వివరించడం జరిగిందని. అంతకుమించి "ఆ పౌరుల బాధ్యత కూడా బ్రిటన్ దేనని స్పష్టంచేయడం జరిగిందని శ్రీ భగత్ చెప్పారు.

బ్రిటిష్ హైకమిషనర్ సమాధానం కూడా ఇందుకు ప్రతిబింబంగా లేదని, ఈ విధ్వంసకర పరిస్థితిని నివారించడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రధాని నెహ్రూకు లేఖ వ్రాయడం జరిగిందని శ్రీ భగత్ చెప్పారు.

బ్రిటిష్ హైకమిషనర్ సమాధానం కూడా ఇందుకు ప్రతిబింబంగా లేదని, ఈ విధ్వంసకర పరిస్థితిని నివారించడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ప్రధాని నెహ్రూకు లేఖ వ్రాయడం జరిగిందని శ్రీ భగత్ చెప్పారు.

రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితి

మద్రాసు, కేరళలను ప్రస్తావించినందుకు అసెంబ్లీలో తీవ్ర వాగ్వివాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 4—

ఆంధ్రప్రదేశ్‌లో శాంతి, భద్రతల పరిస్థితి కేరళ, మద్రాసు రాష్ట్రాలలోని పరిస్థితితో పోల్చితే మెరుగుగా వున్నదని ఒక కాంగ్రెసు సభ

ఇజ్రాయెల్ ఆక్రమిత భూభాగం తిరిగి స్వాధీనానికి నాసర్ ప్రతిజ్ఞ

ఎట్టి త్యాగాలకైనా వెనుదీయబోమని కార్మికుల సభలో స్పష్టీకరణ

అధికారాన్ని హస్తగతం చేసుకొనడానికి అభివృద్ధి నిరోధకశక్తులు పొంచివున్నాయని హెచ్చరిక

బేరూట్, మార్చి 4—

గత జూన్‌లో జరిగిన యుద్ధంలో ఇజ్రాయెల్ ఆక్రమించుకొన్న భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకొనడానికి ఎట్టిత్యాగాలకైనా వెనుదీయబోమని ప్రెసిడెంట్ నాసర్ ఉద్ఘాటించారు.

అరబ్ రిపబ్లిక్‌లో అధికారాన్ని హస్తగతం చేసుకొనే అవకాశం కొనం ఒక అభివృద్ధి నిరోధకవర్గం ఎదురుచూస్తున్నదని మరొక నాసర్ హెచ్చరించారు.

కయిరోలో ఏప్రిల్‌లో జరిగిన కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ అయిన ఇలా అన్నారు:

"దురాక్రమణ దుర్వర్తనంపై దృఢచిత్తాన్ని కలుపుకోకపోతే మన ప్రతి మన కర్తవ్యం. ఇజ్రాయెల్ ఆక్రమిత భూభాగాలకి ఎదురుకి కల్పించడం మన లక్ష్యం అవ్వాలి."

కొర్దాన్ నది వెస్టు ఒడ్డును, సిరియన్ గోలన్ ప్రాంతాన్ని, సినాయ్ ప్రాంతాన్ని విముక్తిచేయగలమని అయిన ప్రతిజ్ఞ చేశారు.

ఆక్రమిత భూభాగంలో రాకపోకలను నిర్బంధం చేయడానికి ఇజ్రాయెల్ గైకొన్న పర్యవసానాల్లో దానికి ఎక్కువవ్యయం కాగలదనికూడా నాసర్ చెప్పారు.

అరబ్ బోవస్టు యూనియన్‌ను రద్దు చేయాలని కొంతమంది ఇటీవల వినాదాలు చేసిన విషయాన్ని నాసర్ ప్రస్తావిస్తూ ఈ వివాదాలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైనవని అన్నారు.

కొన్ని అవరోధాల వలితంగా ఈ ప్రదర్శనలు జరిగినట్లు నాసర్ చెప్పారు.

దేశంలో ప్రస్తుతంవున్న పరిస్థితులు జూన్‌లో జరిగినయుద్ధంలో వాటిలు, నష్టాలు అన్యాదులు చేసులో ఓడిపోవడం, విప్లవ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహకరంగావున్నదని అయిన అన్నారు.

కోటి రూపాయల బంగారం జప్తు

పోలీసు బృందాన్ని ఎదిరించిన గ్రామస్థులపై కాల్పులు; ఇద్దరి మృతి

బొంబాయి మార్చి 4— నిన్న థాణా జిల్లాలోని జై అమ్రగ్రామంలో పోరాటం చేసి పట్టుకున్న బంగారాన్ని బలవంతంగా వశపరచుకొనడానికి కన్నుమ్ము. పోలీసు అధికారుల బృందంపై గ్రామస్థులు దాడిచేసినప్పుడు పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరు మరణించినట్లు తెలియవచ్చింది.

ఇప్పుడు చేసిన బంగారం విలువ ఒక కోటి రూపాయలవరకు వుంటుందని భావిస్తున్నట్లు థాణాజిలా పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ మిరాజ్‌కర్ తెలియజేశారు.

ఈ సంఘటన వివరాలు ఇంకా తెలియరాలేదు.

బొంబాయి సెంట్రల్ ఎక్సయిజ్ అపరాధ నివారణశాఖకుమెరైన ఫ్లయింగ్ స్క్వాడ్‌కు చెందిన అధికారులు ఈ దాడిలో వాల్లున్నారు.

లచిత్‌సేన ఛిన్న కార్య కలాపాలు

అస్సాం పి. సి. సి. విమర్శ

గౌహతి, మార్చి 4— అస్సాం లచిత్‌సేన వంటి అభివృద్ధి నిరోధక శక్తుల తలెత్తడం పట్ల అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు ఆందోళన వెల్లడించింది.

ప్రదేశ్ సరిహద్దు లోపల అస్సాం రాష్ట్రంలో లచిత్‌సేన పనిక్యాలకి తీవ్రమైన ముప్పుగా తయారైనదని వారు విమర్శించారు.

రాజకీయ, శాంతిభద్రతల పరిస్థితిపై ఆమోదించిన ఒక తీర్మానంలో పి. సి. సి. ఈ శక్తుల కార్యకలాపాలను ఖండిస్తూ శాంతి సామరస్య సాధనకు సమైక్యంగా కృషి చేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

సూర్య ఉపగ్రహ ప్రయోగం వాయిదా

వాషింగ్టన్, మార్చి 4— వర్జీనియా లోని వాలప్స్‌ద్వీపంలో సూర్యఉపగ్రహాన్ని ప్రయోగించడం ఒక్క పడపగా వాల్లవ రోజునకూడా వాయిదా పడింది.

198 పౌండ్ల బరువుగల సూర్య ఉపగ్రహాన్ని మంగళవారంనాడు ప్రయోగించాలని తిరిగి నిర్ణయించినట్లు అమెరికా రోదసి పరిశోధన సంస్థ ప్రతినిధి ప్రకటించారు.

సూర్యమండలం రేడియో ధార్మికతకు కిరణాలోధించడం ఈ ప్రయోగం ముఖ్యోద్దేశం.

రు 20 లకే ట్రాన్సిస్టరు

ప్రపంచంలోని అన్ని స్టేషన్‌లూ వినవచ్చును. మూడు బాండ్లు. మిక్కిలి చౌకైన ఈ ట్రాన్సిస్టరు రు 20 లకే పరిమితం ఎద్దతి కింద పంపబడును. ఇంగ్లీషులో మీ ఆర్డరు పంపండి చేయండి

CEYLON TRADERS (AJ-22)
Post Box 1257, DELHI-6.

వర్గీకృత ప్రకటనలు

తప్పిపోయినవారు

మతిచెడి తప్పిపోయిన అమ్రవాడి పేరు తుమిలి అక్కయ్య. వయస్సు 28 సం॥ రాయవరాయం. మచిలీపట్నం అమ్మవార్ల అనుముల, ఎడమచేతి గుంపెపై చెబ్బ చిహ్నం. పట్టి తప్పగుండినవారికి రు. 116-00 రు బహుమతి యివ్వబడును. ఇట్లు,

తుమిలి సరయ్య, కాపర్లపేట.
పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లా

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ పట్టణాలు ఎండెముల్లోటిలు

కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా రిజిస్టరు పొందిన యూనెం 17 వ తేదీన పట్టణగు ఎండెముల బోటిలు నిర్వహించబడును. బోటి ఎండెముల్లో పాల్గొనవారు, యూనెం 15 వ తేదీ లోపల ఈ క్రింది అడ్రసు వారికి తెలియజేయవలెను. రైతుపోదు వెళ్లడు పై బోటి ఎండెముల్లో పరిగ పాల్గొన గోరువారు మాత్రమే.

తుమ్మల కృష్ణమూర్తి, సెక్రటరీ,
రిమ్మనపూడి.

అప్రెంటిస్‌షిప్ ట్రెయినింగ్

నావల్ డాక్‌యార్డ్ అప్రెంటిసెస్ స్కూల్, బొంబాయి.

ఈ దిగువ పేర్కొనబడిన "ఎలిగేటెడ్" నాన్-ఎలిగేటెడ్" వృత్తులలో అప్రెంటిసిస్ (పలియాన్) ట్రెయినింగ్ పొందడానికి అభ్యర్థులను ఎన్నుకొనే నిమిత్తం మొత్తం దేశంలోని రిక్రూటింగ్ కేంద్రాలలో 1968 ఏప్రిల్‌లో వ్రాత పరీక్ష జరుగుతుంది. దానికి 14 సం॥ర్లకు తక్కువకాకుండా 1968 జూలై ఒకటవ తేదీ నాటికి 19 సం॥ర్ల వయస్సు మించకుండా వున్న బాలురు హాజరుకావచ్చు. పెద్దలు జాతులు, తరగతుల అభ్యర్థులకు వయోపరిమితి విషయంలో అయిదేళ్ళ వరకు మినహాయింపు వుంటుంది. ఏ వృత్తిలో చేరగోరినవారికి ఎట్టి కనిష్ఠ అర్హతలుండాలో దిగువ చూపబడింది:

వృత్తులు	అర్హతలు
ఎలెక్ట్రిషియన్స్ మిల్ రైట్ / మెక్. (మెయిన్ టెనెన్స్)	మెట్రిక్యులేషన్ లేదా దానితో సమానమైన పరీక్ష లేదా హైయర్ సెకండరీ పరీక్షకంటె ఒక తరగతి తక్కువైన 10వ తరగతిలో ఉత్తీర్ణులైవుండాలి. అట్టివారు చదివిన సబ్జెక్టులలో ఒకటిగా సైన్సు వుంటే దానికి ప్రాధాన్య మివ్వబడుతుంది.
రేడియో మెకానిక్ బాయిలర్ మేకర్ షీట్ మెటల్ స్టీల్ డీసెల్ మెకానిక్ పిట్టరీ ఇంజన్	మెట్రిక్యులేషన్ లేదా దానితో సమానమైన పరీక్ష లేదా హైయర్ సెకండరీ పరీక్షకంటె మూడు తరగతుల తక్కువ తరగతిని చదివి వుండాలి. అట్టివారు అభ్యసించిన సబ్జెక్టులలో సైన్సు ఒకటిగా వుంటే దానికి ప్రాధాన్య మివ్వబడుతుంది.

భారీలో 12½ శాతం షెడూల్డ్ కాస్ట్సు, 5 శాతం షెడ్యూల్డు ట్రయిబ్స్ అభ్యర్థులకు ప్రత్యేకించబడ్డాయి.

ప్రతి అభ్యర్థికి ఇంటర్వ్యూ యూనిఫారమ్‌తో నెలకు రు 75, రు 85 రు 95 రూపాయల దామ్రాలు వసూలు ఒకటవ, రెండవ, మూడవ సంవత్సరంలో చదువు పెంచి ఇవ్వబడును. ఎన్నికైన అప్రెంటిసులకు డబ్బు చెల్లించే పద్ధతి ప్రకటించబడ్డ పోస్టు ఎనిమిది వుంటుంది. శాశ్వతమైన అప్రెంటిసులు పోస్టు ఎనిమిది అయిన తరువాత.

అప్లికేషన్ ఫారాలను, అప్రెంటిసిస్ పూర్తి అయిన తర్వాత వృత్తి ధృవపత్రాలు జతచేయడం చేసి ఇతర వివరాలు మీకు గమనించిన పోస్టు సమీపంలో వున్న రిక్రూటింగ్ సెంటరీ / ఆఫీసు మీకు పోస్టు చేయబడును.

రిక్రూటింగ్ సెంటరీ / ఆఫీసులు అప్లికేషన్ ఫారమ్ పంపడానికి ఆఖరు తేదీ 30 మార్చి 1968.

davp 67/506

వివిధ భాషలలోని రచయితలకు రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ ఢిల్లీలో సాహిత్య అకాడమీ బహుమతులను ప్రదానం చేశారు.

దక్షిణ వియత్నాంలో సేనల సంఖ్య రెట్టింపు

ఈ ఏడాది అదనంగా 125 వేల మందిని రిక్రూట్ చెయనున్నట్లు సైగాన్ ప్రకటన

అమెరికా సైనిక పటాలంపై గెరిల్లాల ఆకస్మిక దాడి: 48 మంది మృతి

సైగాన్, మార్చి 4—

ఈ ఏడాది తనసేనల సంఖ్యను రెట్టింపు చేయడానికి నిర్ణయించినట్లు దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ గుయెన్ వాన్ థియూ నిన్న అమెరికన్ ఉద్యోగులకు తెలియజేశారు.

అమెరికా తగిన అయుధాలను సమకూర్చిన పక్షంలో ముందుగా నిర్ణయించినట్లు 1968 లో 65 వేల మంది సైనికులను కాక 125 వేల మంది సైనికులను సమకూరగలమని దక్షిణ వియత్నాం ప్రభుత్వంచెప్పినట్లు అధికారవర్గాలవారు చెప్పారు.

ప్రస్తుతం దక్షిణ వియత్నాం సాయుధ దళాల సంఖ్య దాదాపు 650 వేలు.

33 సంవత్సరాల వయస్సులోపుగా వుండి లొగడాయిదు సంవత్సరాలలోపు సైన్యంలో పని చేసినవారిని తిరిగి పిలిపిస్తారు. 18.19 సంవత్సరాల యువకులందరినీ సైన్యంలో రిక్రూట్ చేసుకొంటారు.

మూడు అమెరికన్ వైమానిక స్థావరాలపై కమ్యూనిస్టుల దాడి

దక్షిణ వియత్నాంలో మూడు అమెరికన్ వైమానిక స్థావరాలపైన, మరి అయిదు మిత్రరాజ్యాల స్థావరాలపైన నేడు కమ్యూనిస్టులు రాకెట్లు, మోర్టారులతో దాడిచేశారు.

దానాంగ్ వైమానిక స్థావరంపైన, బన్‌హోవా వైమానిక స్థావరంపైన కూడా కమ్యూనిస్టులు దాడి చేశారు.

40 మంది అమెరికన్‌ల మృతి

సైగాన్‌కు తొమ్మిది మైళ్ళ దూరంలో వున్న అమెరికన్ పటాలంపై మొన్న గెరిల్లాలు ఆకస్మికంగా దాడి చేసి 48 మంది అమెరికనులను చంపివేసినట్లు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు. మరి 20 మంది అమెరికన్ సైనికులు గాయపడినారు.

150 మంది వియత్కాంగ్ గెరిల్లాలు ముందుగా రహస్యంగా వలలో వున్నారని, అమెరికా పటాలం గూఢచారి దళాలను పెట్టినప్పుడు వారిపై దాడిచేశారని ఆ ప్రతినిధి తెలియజేశారు.

అమెరికనులు వారిని ప్రతిఘటించగా 20 మంది గెరిల్లాలు మరణించినట్లు ఆ ప్రతినిధి తెలియజేశారు.

గెరిల్లాలచే రైతులకు భూముల పంపిణీ

వాషింగ్టన్, మార్చి 4— దక్షిణ వియత్నాంలో గెరిల్లాలు రైతులకు సైగాన ఆధీకారులు పంపిణీ చేసినదానికంటె అయిదు రెట్లు అధికంగా భూములు పంపిణీ చేసినట్లు అమెరికన్ కాంగ్రెసు ప్రత్యేక కమిటీ చైర్మన్ జాన్ ఇమోన్ విదేశాంగమంత్రి డీన్ రస్కుకు తెలియచేశారు.

దక్షిణవియత్నాంలో త్వరితగతిన పంపకరణలు జరగేటట్లుగా అమెరికా వత్తిడి తీసుకొనవలసిన అవసరం కూడా ఈ కమిటీ కోరింది.

రెండు అమెరికన్ విమానాల కూల్చివేత

టోక్యో, మార్చి 4 — హానోయ్, హైఫాంగ్‌లపైకి వచ్చిన రెండు అమెరికన్ గూఢచారి విమానాలను ఉత్తర వియత్నాం నాయుధ దళాలు నిన్న కూల్చివేసినట్లు హానోయి రేడియో నిన్న వెల్లడించింది.

వీటితో మొత్తం 2,776 అమెరికన్ విమానాలను ఉత్తర వియత్నాం కూల్చివేసినట్లు ఆ రేడియో వెల్లడించింది.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి హానోయి నిరసన

హాంకాంగ్, మార్చి 4— పరిశీలనాధ్యక్షులతో పరిస్థితిని సర్వేచేయడానికి "చట్టవిరుద్ధంగా" వచ్చినందుకు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘంలో భాగమైనవి ఇండియా, కెనడా ప్రతినిధులకు ఉత్తర వియత్నాంవిదేశాంగ మంత్రిత్వశాఖ నిన్న తీవ్ర నిరసనను తెలియచేసింది.

ఇండియా, కెనడా ప్రతినిధులు దర్యలలో అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనడమేనని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నట్లు సమాచార వార్తా సంస్థ వెల్లడించింది.

లావోస్‌పై 1962 లో జరిగిన జనీవా ఒప్పందాలను బహిరంగంగా అమలు జరపవలసి ఉత్తర వియత్నాం విదేశాంగ శాఖ కోరింది.

మాంఘీర్ వద్ద గంగా జలాలపై మంటల అదుపు

మంచినీటి సరఫరా పునరుద్ధరణకు కృషి

మాంఘీర్, మార్చి 4— గంగానదిపై వ్యాపించిన అగ్నిజ్వాలలను బొగ్గు మసి పిచికారీ చల్లడం ద్వారా అదుపులోనికి తెచ్చారు.

గంగా జలాలపై అంగుళంలో నాల్గవవంతు మందంతో పెట్రోలు పేరుకొనివున్నదని మాంఘీర్ మునిసిపాలిటీ చైర్మన్ శ్రీ సి. డి. మిశ్రా గవర్నర్ పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

పెట్రోల్ ఎక్కడనుంచి వస్తున్నదో తెలుసుకొనడానికి అయిన అనుమైళ్ళ దూరం ప్రయాణం చేసివచ్చారు.

పరిస్థితిని పరిశీలించడానికి బీహార్ ఆరోగ్య శాఖ మంత్రి, ప్రజారోగ్య శాఖ ఇంజినీరింగ్ విభాగం చీఫ్ ఇంజినీర్ మాంఘీర్ వెళ్ళారు.

ఆరోగ్య శాఖాధికారులు విమానంపై మంచి సర్వేజరిపి, నీటిపై పెట్రోలు పొరవున్నట్టు కనుగొన్నారు.

మాంఘీర్ మునిసిపాలిటీ చైర్మన్ పెట్రోలోలో అడుగగా, తాము రిఫైనరీ నుంచి పెట్రోల్ సంపంపైన నిధార్థాలను నేటికి వివరాలేవీ లభించలేదని పెట్రోల్ బుద్ధి కర్మాగారం ప్రతినిధి తెలియజేశారు.

ఈ పెట్రోల్ నిలవ వున్న పదార్థం విషపూరితమైనదని మాంఘీర్ వాటర్ సర్ప్లయి సూపరింటెండెంట్ ఇంజినీర్ తెలియజేశారు. కొన్ని చేపలు కూడా చచ్చివున్నవి.

మంచినీటి సరఫరా పంపులను కొన్ని గంటలు ఆపివేయడం జరిగింది. నీటి సరఫరాను పునరుద్ధరించే విషయాన్ని పరిశీలిస్తున్నారు.

కేరళ రాష్ట్ర ఎస్. ఎస్. పి. నుంచి శ్రీనీలకంఠన్ రాజీనామా

త్రివేంద్రం, మార్చి 4— ఇద్దరు రాష్ట్ర మంత్రులు పోషిస్తున్న పార్టీ కానన సభలను పన్నెండ్ చేసిన సందర్భంలో జాతీయ కమిటీ ఆదేశాన్ని త్రోసిపుచ్చినందుకు విరసగా శ్రీ పి నీలకంఠన్ నన్ను కేరళ ఎస్. ఎస్. కమిటీ పదవ్యాన్వాకి రాజీనామా యిచ్చారు.

శ్రీ అబూ, శ్రీ విల్సన్‌లపై క్రమశిక్షణ చర్యలను విధించాలని చేయవలసిందిగా జాతీయ కమిటీ ఆదేశించిందని, అయితే రాష్ట్ర కమిటీ ఆ ఆదేశాన్ని త్రోసిపుచ్చిందని అయిన ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర కమిటీ చైర్మన్ ఈ సందర్భంలో వాస్తవ విషయాలను తారుమారు చేస్తున్నారని, ఇద్దరు ఎం.ఎల్.ఎలు పిరోషులు జాతీయకమిటి నిర్ణయించిందని అయిన ఆరోపించారు.

ఒప్పందాలు అచ్చటంగా అమలు జరపలేని ఉత్తర వియత్నాం విదేశాంగ శాఖ కోరింది.

దక్షిణ వియత్నాం సైనికోద్యోగులు గెరిల్లాలతో చెరిక

దక్షిణ వియత్నాంలోని 15 మంది నావికా సిబ్బంది ఉద్యోగులు గెరిల్లాలతో చెరినట్లు ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నిన్న వెల్లడించింది.

అమెరికా దుర్మార్గమణదారులు, థియాయులు దక్షిణ వియత్నాం ప్రజలను దారుణంగా అణచివేసినందుకు తీవ్ర నిరసన లభించారు.

థ్వాంగ్ గై సిటి రేడియో కేంద్రంపై గెరిల్లాల దాడి

థ్వాంగ్ గై సిటి రేడియో కేంద్రంపై వియత్కాంగ్ గెరిల్లాలు మోర్టార్లతో దాడి చేసినట్టు దక్షిణ వియత్నాం పైనిక ప్రతినిధి నిన్న తెలియచేశారు. వియత్నాం ప్రభుత్వ సమాచార కేంద్రంపై గెరిల్లాలు దాడిచేసి నప్పుడు స్వల్ప నష్టాలు సంభవించినట్టు మాత్రం ప్రతినిధి తెలియజేశారు.

బ్యాంకి రేటు తగ్గింపు

ఉత్పత్తికి దోహదం కాగలదని పార్లమెంట్‌లో శ్రీ మురార్జీ ఆశాభావం

న్యూఢిల్లీ, మార్చి 4—

బ్యాంకి రేటును ఒక శాతం తగ్గిస్తూ రిజర్వు బ్యాంకి చేసిన ప్రకటన వల్ల ఉత్పాదక శక్తికి ప్రోత్సాహం లభించగలదని ఉపప్రధాని శ్రీ మురార్జి దేశాయ్ నేడు ఆశాభావం వెల్లడించారు.

పార్లమెంట్‌లో ఒక ప్రకటన చేస్తూ శ్రీ దేశాయ్ రిజర్వు బ్యాంకి కిర్లీతవస్తులకు ఋణసహాయ కార్యక్రమాలపై ఆంక్షలు విధించే విధానం కొనసాగగలదనడంలో గనకు అనుమానం లేదని అన్నారు.

ఉత్పత్తుల అభివృద్ధికికాక, ఇతర ప్రయోజనాలకు ఋణ వినియోగం విషయాలు గుర్తించడానికి కేంద్ర అంక్షలు వుంటాయని అయిన చెప్పారు.

బ్యాంకి రేటును అరు శాతం నుంచి అయిదు శాతానికి తగ్గించే నిర్ణయాన్ని గైకొనవలసిన అవసరాన్ని ఎదిరిస్తూ శ్రీదేశాయ్ ఆర్థికమాంద్యంనుంచి కొలుకొనడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించడమే ప్రస్తుతం మన ముందున్న సమస్య అని చెప్పారు.

ఆయా సమయాలలో వున్న ఆర్థిక పరిస్థితులకు అనుగుణమైన స్థాయిలో నిర్ణయించడానికి ద్రవ్య విధానంలో బ్యాంకి రేటు మార్పుకు లాయి కైనట్టిదని అయిన అన్నారు.

ఆర్థిక వ్యవస్థ పుంజుకొనడంలో ఋణ విధానం అడ్డుకూడాదని, అదృష్టశాత్తు వ్యవసాయోత్పత్తులు పెరిగి ఎగుమతులు పెంచడానికి వీలేర్పడినదని శ్రీదేశాయ్ ఆర్థికమాంద్యంనుంచి కొలుకొనడం అని అయిన చెప్పారు.

జగ్గయ్యపేట గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

Roc No 212/68-A2 తి. 1.3.68

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట గ్రామ పంచాయతీకి ఈ దిగువ తెల్పిన అయిటములను సప్లయి చేయుటకు 1968-69 సంవత్సరానికి టెండర్లు పెండ్లు తి. 19.3.68వ తేదీ సాయంత్రం 4.00 గంట వరకు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారిచే తీసికొనబడి అదేరోజు సా॥ 4.30 గంటలకు హాజరు కాబడు పెండరుదార్ల సమక్షమున విప్పు తెరవబడును. ఎవరి అయిటమునకు ఎడుడుగా మూలధన ధరావతు పొమ్ము చెల్లించిన రశీదుతో పెండర్లు పెట్టకొనవలెను. బి-చో అట్టి పెండర్లు పరిగణింపబడవు. తదితర వివరములు ఆఫీసు వేళలందు తెలిసికొన వచ్చును.

అయిటము III లో చూపబడిన పాటలు తి. 18.3.68వ తేదీ ఉదయం 10 గంటల నుండి ఆఫీసుముందు బహిరంగముగా వేలం చేయబడును. పాడదలచినవారు నిర్ణీత ధరావతు పొమ్ము చెల్లించి, అన్ని ధృవపత్రములు దాఖలుచేసి పాటలో పాల్గొనవచ్చును. పాట పరతులు ఆఫీసు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.సం.	వస్తువులు మరియు పరిమాణాలు	ధరావతు
1.	1968-69 సంవత్సరానికి పారిశుధ్యం నిమిత్తం సామానులు సప్లయి చేయుట.	రు. 100/-
2.	1968-69 సంవత్సరానికి ఈ పంచాయితీ వీధి సరవరా పథకమునకు కావలసిన సామానులు సప్లయిచేయుట.	100/-
3.	1968-69 సంవత్సరానికి ఈ పంచాయితీకి ప్రజారోగ్య సామానులు సప్లయి చేయుట.	100/-
4	పంచాయితీ ట్రాక్టర్‌కు మరియు బండ్లకు పైపు, ట్యూబులు మరియు టాంకర్‌కు హోస్ పైప్ ఎడాప్టరు సప్లయి చేయుట.	100/-
5.	ఈ పంచాయితీకి ఒక క్రొత్త రబ్బరు స్టాంపు సప్లయి చేయుట.	100/-
6	ఈ పంచాయితీకి 70 డస్టు బిన్ను సప్లయి చేయుట	100/-
7.	పంచాయితీ రబ్బరు స్టాంపుకు ఒక డ్రియాన్సు ఒక బ్లడ్‌పైన ఎడ్డుని మరియు వైట్ బాయిల్ స్టాంపుకు ఒకటిలిక్విడ్సు ఎడ్డుని సప్లయి చేయుట	50/-
8	పంచాయితీ ట్రాక్టర్‌కు కావలసిన రీపేరు అయిరు, ఇంజన్ అయిరు, గ్రీజు, C అయిరు, బ్రేకు అయిరు మరియు తెల్ల కిరోసిన్ అయిరు సప్లయి చేయుట	50/-
9.	1968-69 సంవత్సరానికి Antimalarial Scheme నకు గాను మలేరియా లార్వీ పైడి (M. L. O) సప్లయి చేయుట	50/-
10	పంచాయితీ మంచినీటి సరవరాకు కావలసిన క్లోరిన్ గ్యాస్ సప్లయి చేయుట	20/-
11	1968-69 సంవత్సరానికి ఈ పంచాయితీ వీధి లాంతర్లకు కావలసిన స్పేరు పార్టులు సప్లయి చేయుట	50/-
12	1968-69 సంవత్సరానికి కలరా నిరోధక చర్యలనకు కావలసిన సామానులు, లార్వీసైడ్స్ పరికరములు సప్లయి చేయుట	50/-
13.	క్యాండి పిండ్రు బాండేవారి క్లోరినేషన్ ప్లాంటు నెం. 0481 నకు స్పేరు పార్టులు సప్లయి చేయుట.	50/-

II వేలం పాటలు

1.	1968-69 సంవత్సరానికి ఈ పంచాయితీ కూరగాయల మార్కెట్టులో రోజువారీ రుసుములు వసూలు చేసుకునే హక్కు.	100/-
2.	1968-69 సంవత్సరానికి ఈ పంచాయితీ మాంసము మార్కెట్టులో రోజువారీ రుసుములు వసూలు చేసుకునే హక్కు	100/-
3.	1968-69 సంవత్సరానికి ఈ పంచాయితీ కబేళాలో రోజువారీ రుసుములు వసూలు చేసుకునే హక్కు	100/-
4.	1968-69 సంవత్సరానికి ఈ పంచాయితీ బండ్ల స్టాండులో రోజువారీ రుసుములు వసూలు చేసుకునే హక్కు	100/-

ఎ. (1) డిస్టరిస్సు గవర్నమెంటు వారు అప్రూవలు చేసిన కంపెనీలు మాత్రమే పెండర్లు స్వీకరింపబడును.
(2) ప్రతి అయిటమునకు విడివిడిగా పెండర్లు పెట్టవలెను.

(సం) బి. శ్రీరాములు,
గ్రిడ్యూటివ్ ఆఫీసర్.

తాడేపల్లి గ్రామ పంచాయతి గుంటూరు జిల్లా టెండరు నోటీసు

యీ దిగువ తెల్పిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లను తాడేపల్లి గ్రామ పంచాయతి కార్యాలయములో 16-3-68 తేది సాయంకాలము 4 గంటలవరకు పంచాయతి కార్యనిర్వహణాధికారిగారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని తీసుకొనబడును. అదేరోజు సాయంకాలము 4:30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూలు ఫారములు ఫారము 1 కి రూ 1.00 చెల్లించి పంచాయతి కార్యాలయము నుండి పొందవచ్చును.

వ. నెం.	పనుల వివరము	ఎస్టిమేటు విలువ	డెండరు ధరావతు
1.	నెహ్రూ విగ్రహము నుండి రైల్వే గ్రామ లెవలు గేటు వరకు కాంక్రీటు రోడ్డు వేయుట	రు 5000/-	రు. 250/-
2	పంచాయితి వధికి మార్కెట్ నుండి ట్రాన్సిరోడ్డువరకు బ్లాకు టాపు రోడ్డు పాదము చేయుట	5000/-	250/-
3	తాడేపల్లి కొత్తపూరు మెయిన్‌రోడ్డు నల్లకుంటరోడ్డు పాదం చేయుట	3,500/-	175/-
4.	బ్రిడ్జి క్రింద రోడ్డు మెయిన్‌రోడ్డు నుండి కొత్తపూరు మెయిన్ రోడ్డు కలియువరకు మట్టితో రోడ్డువారుచేయుట	4 500/	225/-
5.	తాడేపల్లి పంచాయతి పోలంపాడు గ్రామములో పోలేరమ్మస్వామి యింటి నుండి కొండపైకి మెట్లనిర్మాణము చేయుట	2100/-	105/-
6.	కృతిశెట్టి క్రిష్ణమ యింటి నుండి కొండపైకి మెట్లు నిర్మాణము చేయుట	900/-	45/-
7	తాడేపల్లి పంచాయతి ప్రకాశనగరిలో పంచాయతి దారి రిపేరు చేయుట	1000/-	50/-

(సం) జి. ఎస్. ఆర్. ఆంజనేయగుప్త,
కార్యనిర్వహణాధికారి.

తంతి, తపాలా శాఖ

హైదరాబాద్-27 (ఆంధ్రప్రదేశ్) బ్రాంచ్ పోస్టు, (ఏ అండ్ టి) హెచ్. నెం. 4-4-829. నివాసి దివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు డ్రైవరాబాదులోని విజయనగరి కాలనీలో వ్యాప్తిలోనుకు. సబ్‌పోస్టుమాష్టరి క్వార్టర్సును నిర్మించడానికి 16-3-67లోగా బిడ్డర్లవారిగా పిలువ పెండర్లను పంపాలని కోరుతున్నారు. అందజాచేసిన విలువ 27 893/- ధరావతు రు 698/- పెండరు పేరు (ముదరా ఇవ్వబడును) రు 5/- మిగిలిన వివరాలను 28-2-68 నాటి ఇండియన్ డ్రేడ్ జర్నలలో చూడవచ్చు.

davp - 710 (561) / 67

కమ్యూనిస్టు పార్టీల శిఖరాగ్ర సమావేశం

నవంబర్, డిసెంబర్‌లలో జరపడానికి మెజారిటీ పార్టీలు సుముఖంగావున్నవట

మాస్కో, మార్చి 4—

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల శిఖరాగ్ర సభ వచ్చే నవంబర్, డిసెంబర్ మాసాలలో జరపాలన్న ప్రతిపాదనను బుడాపెస్టు సమావేశంలో అధిక సంఖ్యాకులు బలపరచినట్లు సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా నిన్న వెల్లడించింది.

బుడాపెస్టులో జరుగుతున్న కమ్యూనిస్టు పార్టీ సంప్రతింపుల సమావేశంలో "శాంతి సహజీవనం, ధోరణిలో" దర్యలు జరుగుతున్నందుకు ప్రావ్దా హర్షం వెలిబుచ్చింది.

అయితే ప్రావ్దా తన ప్రకటనలో బుడాపెస్టు సమావేశం నుంచివిడిపోవడం కమ్యూనిస్టుల ఉనికిహరణకు గురించి నూటిగా వ్యాఖ్యానించలేదుకాని ఈ క్రింది విధంగా వ్యాసింది: "సమస్యల దర్యలో పాల్గొనడానికి ఏదోఒక పార్టీ నిరాకరించినంత మాత్రాన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల శిఖరాగ్ర సభ నిర్వహణలో జాప్యం జరగాలన్న ప్రతిపాదనకుగాని, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాన్ని వాయిదా వేయాలన్న ప్రతిపాదనకుగాని ఎవరు అంగీకరించజాలరు."

ఏ పార్టీ తన అభిప్రాయాలను ఇతర కమ్యూనిస్టు పార్టీలపై బలవంతంగా రుద్దజాలదని ప్రావ్దా స్పష్టం చేసింది.

మెజారిటీ అభ్యర్థులలో పీకభవించని వారిని ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం నుంచి తొలగిస్తున్నట్టు పీకింగ్, వాషింగ్టన్‌లు చేస్తున్న ఆరోపణలలో విజంలేదని ప్రావ్దా పేర్కొన్నది.

బుడాపెస్టు సమావేశానికి హాజరుకాని కమ్యూనిస్టుపార్టీ లన్నింటిని ప్రపంచ శిఖరాగ్ర సభకు ఆహ్వానించగలమని ప్రావ్దా తెలియచేసింది.

"బుడాపెస్టు సమావేశంలో పాల్గొనని దేశాలతోనూ అన్ని పార్టీలు ఏ దశలోనైనా ప్రపంచ శిఖరాగ్రసభ నన్నాహాలలో, శిఖరాగ్ర సభలోను పాల్గొనవచ్చునని బుడాపెస్టు సమావేశంలో పాల్గొన్న పార్టీలు ఏకగ్రీవంగా అభిప్రాయపడుతున్నవి" అని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక తెలియజేసింది.

ఈ వారం మధ్యలో నిర్ణయం జరగవచ్చునట

బుడాపెస్టు, మార్చి 4— మాస్కోలో ప్రపంచ కమ్యూనిస్టు శిఖరాగ్ర సభ జరిపే విషయమై ఇక్కడ జరుగుతున్న 66 వ కమ్యూనిస్టు పార్టీ సమావేశం ఈ వారం మధ్యలో ఒక నిర్ణయం గైకొనగలదని ఆ సమావేశం వర్గాలవారు చెప్పారు.

నవంబర్ లేదా డిసెంబర్‌లో జరగాలని ప్రతిపాదించిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ సిద్ధాంతాల సమస్య పరిష్కారాలు కృషిచేయగలవని ఆ వర్గాలవారు చెప్పారు.

శిఖరాగ్ర సభక

తాడేపల్లిగూడెం తాలూకా వెట్టిగ్రామాలకు విద్యుచ్ఛక్తి

విస్తరణ జరగగలదని దుర్భిక్ష ప్రాంతాల పర్యటనలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, మార్చి 4— ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి దుర్భిక్షానికి లోనైన తాడేపల్లిగూడెం తాలూకా మెట్ట ప్రాంతాలను స్వయంగా పరిశీలించే నిమిత్తం పర్యటించారు.

చిన్ననీటివనరుల మరమ్మతులు

జిల్లా అభివృద్ధి సంస్థకు కోదాడు సమితిలో సూచన

కోదాడు, మార్చి 4— నల్లగొండజిల్లా కోదాడు ఎంగాయితిసమితిలో మొన్న జరిగిన జిల్లా అభివృద్ధిపథ సమావేశంలో సమితిలోవున్న చిన్నచిన్న వనరులకు మరమ్మతులను వెంటనే చేయించవలసిన అవసరాన్ని అధ్యక్షుడు కల్లాలకరుణను అభ్యర్థించారు.

సమితి అధ్యక్షులు శ్రీ కె. జితేంద్రరెడ్డి, వి. డి. ఓ. శ్రీ మోహనరావు కరవువివారణ పథకం కింద రు. 120 వేలు, వరద నివారణ దర్యల పథకం కింద రు. 66,150 లు వర్కర్లు, ఏడిసిసిలో రద్దుల కింద రు. 54,780 లతో మరమ్మతులు ప్రతిపాదనలను సమర్పించారు.

దేవరి గ్రామంలో కృష్ణానదినుంచి తిప్ప ఇంగేషన్ సౌకర్యం వెంటనే కలిగింది. 1,200 ఎకరాలకు నీరు అందచేయవలసిన పని పథకం అధ్యక్షులు అభ్యర్థించారు.

రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలను అందించడానికి సమితి అవసరమైతే, తన్నీరు ప్రేయర్లను వెంటనే వాగు చెయించడానికి తగుదర్యలతోనూ 15 వ తేదీకల్లా తెలపడానికి ఏర్పాటైన కరెట్టు అధికారులు, సహకార సంఘాలు ముందుకు రాకుండా రైతులకే ఎరువుల వ్యాపారపు లైసెన్సులు ఇస్తుండడానికి అవసర మని ఇన్నారు.

రైతులకు అన్ని సౌకర్యం కలిగించిన తూర్పుగోదావరి భూమిలంపాయింట్ల పాత పద్ధతిని కలెక్టరు అభినందించారు. అనంతరార్థంగా వున్న గ్రామీణ ఎలక్ట్రిసిటీ కార్యక్రమాలను వెంటనే పూర్తిచేయించవలసిన పద్ధతుల పద్ధులు కోరారు.

తొలుత, సమితి సమావేశంలో మునగాల పరగణా గ్రామాలు తెలంగాణా జిల్లాలను వర్తించేయవలసిన శ్రీపాపిరెడ్డి, శ్రీ ఎం. రామదేవరావు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించారు.

సంస్కృతి సమితి

చీరాలలో కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, మార్చి 4 — స్థానిక సంస్కృతి సమితి ఆవిర్భావ వార్షికోత్సవం ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమి వైస్ చైర్మెన్ శ్రీ కనకంకరస్వామి అధ్యక్షతన ఇటీవల జరిగినది. శ్రీ ఎలూరిపాటి అనంతరామయ్య ప్రసంగాన్ని ఉత్తర రామచరిత ప్రాముఖ్యతను తెలియ జేశారు.

డాక్టరు బి. ఎన్. జోషన్ జాతీయ పతాకమ ఆవిష్కరించడంతో వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. సమితి ఉపాధ్యక్షులు డాక్టరు వై. వి. ప్రకాష్‌కుమార్ స్వాగతం పలికారు. ఉదయం సభకు అధ్యక్షత వహించిన శ్రీ గ్రంథి వీరరాఘవులు గుంటూరు ప్రదేశ్ సంస్కృతి కార్యదర్శి శ్రీ కొంగముడి శ్రీ రామచంద్ర మూర్తి విషయంగా, శ్రీ బోర్వకర స్వీయ రచనల నుంచి కావ్యగానం చేశారు.

సమితి కార్యదర్శి శ్రీ ఊటుకూరి హృషికేశగుప్త వార్షిక నివేదికను సమర్పించారు. సమితి అధ్యక్షులు శ్రీ రావుల దేవేంద్రనాథం వందితులను కాలవలతో సన్మానించారు. శ్రీ ప్రకాశ సుబ్రహ్మణ్యశాస్త్రి వందన సమర్పణం చేశారు.

వారికలు దేశభక్తి పూరితమైన "వీర పతోధల" గేయ నాటికను ప్రదర్శించడం ఎంతో కార్యక్రమాలు సమాప్తమయ్యాయి.

ఈ కిందివారు సూచిత సంవత్సరానికి పాలకవర్గంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ రావుల దేవేంద్రనాథం అధ్యక్షులు, డాక్టరు వై. వి. ప్రకాష్‌కుమార్, శ్రీ గ్రంథి వీరరాఘవులుగారు ప్రధానాధ్యక్షులు, శ్రీ ఊటుకూరి హృషికేశగుప్త కార్యదర్శి శ్రీ ఎన్. హెచ్. రామారావు, శ్రీ టి. బసవయ్య సంయుక్త కార్యదర్శులు, శ్రీ వి. రామాంజనరావు కోశాధికారి.

అధ్యాపకుల సమావేశం

గుంటూరు, మార్చి 4 — స్థానిక కళాశాలల అధ్యాపకులు యు. జి. సి. స్కేలు అమలుపరచడంలో గల లోటుపాట్లను అసమ్మతిసూచకంగా మొన్న గుడ్డిలు ధరించి కళాశాలలకు హాజరయారు. ఇందుకు సంబంధించి శ్రీ మన్నవ గిరివరరావు అధ్యక్షత వహించారు. కాసనసభ్యులు గుంటూరు ప్రధాన పాలకవర్గ సంఘం అధ్యక్షులు శ్రీ చేబ్రోలు హనుమయ్య ఇప్పుడేమంటారు శ్రీ ఏ. బాలసుబ్రహ్మణ్యరావు వంటివి సమర్పించారు.

శ్రీశైలక్షేత్రంలో మహాశివరాత్రి

ఉన్నతాధికారులచే పర్యవేక్షణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, మార్చి 4— ఈ సంవత్సరం శ్రీశైలక్షేత్రంలో మహాశివరాత్రి వైభవంగా జరిగినది. దేవస్థానం ధర్మకర్తలు శ్రీయుతులు కె. ఎ. అమ్మారెడ్డి (అధ్యక్షులు), కపిలవాయి కాశీనాథరావు, అనుమోలు శేషగిరిరావు, రంగదాసు, కళ్యాణి నియోగం మహానందిరెడ్డి వారా వెంకటసుబ్బయ్య ఇక్కడివుండి ప్రతిదిన్ని పనులూని తమ పర్యవేక్షణకింద జరిపించారు. కలెక్టరు శ్రీ వి. కె. రావు నిధికాశాల సభ్యులిలో ఆరోగ్యవైద్యవిధి పద్యుత్తి కి పరమపాఠాలు శ్రద్ధ వహించారు. దేవదాయ ధర్మాదాయ కమిషనరు శ్రీ కె. వాసుదేవరావు కూడా ఇక్కడి వున్నారు.

హాటకేశ్వరం, కిరేశ్వరంలో ఈ సంవత్సరం సమృద్ధిపాలను ఏర్పాటుచేశారు. దివిసలన రాత్రిపేళలో కూడా అక్కడి దేవాలయాలను సందర్శించే అవకాశం యాత్రికులకు కలిగినది.

రమణమహర్షి, సాయంకాలం అమరుకున్న శ్రీ శైలమల్లికార్జున జ్యోతిర్లింగదర్శనం లింగోద్భవకాలం కలిగేటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీసు, హోంగార్డుల సౌకర్యాలు నిపుణతతో వారి పనులను నిర్వహించినందున మహోన్నతపూర్వక అభిషేకాలు సరాటంకంగా జరిగాయి.

రాష్ట్ర కాసనసభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సహకారశాఖమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, అటవీశాఖమంత్రి శ్రీ ఎ. మోక్షగుండంరామనాయుడు, రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ వికల్‌రావు, తదితరు ప్రముఖులు లింగోద్భవకాలంలో హాజరయ్యారు. ప్రముఖులు బి. వి. సుబ్బారెడ్డి, అటవీశాఖమంత్రి శ్రీ ఎ. మోక్షగుండంరామనాయుడు మాత్రమంగా నిర్వహించిన ధర్మకర్తల మీటింగుకు పరోక్షంలో ఉత్సవం చేశారు.

పోలీసు బందోబస్తు అధికంగా కట్టుదిట్టంగానున్నా, దొంగతనాలు కూడా పెక్కు జరిగినట్లు తెలుస్తున్నది. వీటిలో ఎక్కువగా పాతాళగంగ పాపనాశనాల దగ్గిర జరిగాయట యాత్రికులు గగ్గోలు, వస్తువులు పోయాయట.

కొందరు దొంగలు కొంత పైకాన్ని త్రోవలోపలి యాత్రికులు తమవేవేమో అని కొని తీసుకో బోయింలో వారివద్ద నగదు, వస్తువులను కొట్టివేయడం ఎక్కువగా జరిగిన పని. ఒక యాత్రికుడు వెయ్యిరూపాయలు, మరొక యాత్రికుడు ట్రాన్స్ సిస్టరును పోగొట్టుకున్నట్లు తెలుస్తున్నది. పోలీసువారు కేసులను నమోదుచేసి, దొంగలను హడావిడపరచడం కొన్ని సందర్భాలలో జరిగినట్లు తెలుస్తున్నది.

కాళహస్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, మార్చి 4 — పట్టణంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవం పెద్ద ఎత్తున జరిగినది. మహారు 14 వేలమంది భక్తులు స్వామిని దర్శించారు. ప్రత్యేకదర్శనపటిక్కెట్లు వలనమహారు రు. 8,500 వసూలయినాయి. ఈ సంవత్సరం అయిదు గంటల కాలం దర్శనదర్శనం ఏర్పాటుచేశారు. టి. టి. దేవస్థానం ప్రక్కన పెద్దసందిరిని యాత్రికుల సౌకర్యార్థం వేశారు.

చిత్తూరు అసిస్టెంటు కలెక్టరు శ్రీ ఏ. అప్పలాచార్యులు వ్యవహారాలలో పేయిడ్ ట్రస్టు శ్రీ ఏ. నాగిరెడ్డి ప్రత్యేక ఏర్పాటుగా బ్రహ్మోత్సవం జరిపించారు. పోలీసుశాఖ, స్కౌట్లు బందోబస్తు ఏర్పాటు చూశారు. మునిసిపల్ అధికారులు తమ ఆరోగ్య సిబ్బంది ద్వారా పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

ఈ యేడు ప్రధాన చికిత్సా కేంద్రాన్నివచ్చి ఏ తూమిలో ఎటువంటి రకం వంట వండించడానికి అనువుగా వుంటుందో తెలుసుకొని ఆ యా వంటకాలను వండించవలసిన పక్షాన్ని చెప్తూ, ఈ ప్రాంతంలో వరి వండుకు ప్రాధాన్యం వున్నందున "వరిపరిశోధన కేంద్రాన్ని" స్థాపించవలసిన కోరారు.

వరలో వలువురు రైతులతో సహా పెక్కుమంది ప్రసంగించారు.

కేంద్రంలో శిక్షణ పొందిన 20 మంది రైతులకు చైర్మన్ యోగ్యతా పత్రాలను బహూకరించారు.

శ్రీ జి. ఆర్. ఎడేకి వందన సమర్పణం చేశారు.

కరీంనగరం జిల్లా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం

కరీంనగరం, మార్చి 4— జిల్లాలో ప్రభుత్వ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం మునిసిపల్ టౌన్‌హాలులో ఇటీవల శ్రీ వి. భిక్షయ్య అధ్యక్షతన జరిగినది.

సమావేశంలో శ్రీయుతులు, ఇద్రయ్య, మహ్మద్ ముస్తఫా, వి. దయానంద నాలుగవ తరగతి ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ ప్రసంగించారు. మూడవ కార్యవర్గంగా ఈ కిందివారిని ఎన్నికగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు శ్రీ ఆర్. రాజారాం; ఉపాధ్యక్షులుగా శ్రీ ఉస్మాన్‌మియా అలి; కార్యదర్శిగా శ్రీ ఎస్. రమేష్, ఉపకార్యదర్శి: కోశాధికారి, శ్రీ వి. కొమురయ్య, మహ్మద్ ఇస్మాయిల్, ఎ. రాములు; అర్గనైజింగ్ కార్యదర్శులు శ్రీ ఎ. లింగయ్య, శ్రీ ఎం. కనకయ్య; లీగల్ కార్యదర్శిగా శ్రీ లక్ష్మీకాంత్ అధ్యక్షులు శ్రీ టి. రాజనర్సు గౌరవాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

శ్రీ చదలవాడ పిచ్చయ్య తాము వ్రాసిన "మానవుడు-మానవ సంఘం" అనే గ్రంథాన్ని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి కృతి సమర్పణ చేసినప్పటి చిత్రం. సభాధ్యక్షులు శ్రీ పి. జగన్మోహనరెడ్డిని కూడా చిత్రంలో చూడవచ్చు.

సంధ్యాలలో ప్రతి పరిశోధన కేంద్రం

మునిసిపల్ కౌన్సిల్ చైయిర్మన్ చే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సంధ్యాల, మార్చి — 4 ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పశ్చిమాద్యాలయంవారు ఇక్కడి ఏర్పాటుచేసిన ప్రతి పరిశోధన కేంద్రానికి పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ వరదరాజెట్టి అంబులన్సు మొన్న ప్రారంభోత్సవం చేశారు. సభకు మాజీ కాసనసభ్యులు శ్రీ మల్లు సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రతి విద్యాలయ శ్రీ కె. సత్యనారాయణ ప్రసంగిస్తూ, ప్రతి పరిశోధన కేంద్రాన్ని 1966వసంవత్సరంలో ఏర్పరచారని, ప్రతి, జొన్న వంటలలో పరిశోధనలు జరిపి మేలుజాతి వంగడాలను కనుగొనడం దీని ముఖ్యోద్దేశమని. ఈ ప్రాంతాన కోయిలకుంట్ల అగ్రగణ్య సందికోట్టూరు జాలూకాలలో ఈ కేంద్రంలో కలిపిన "ఎస్ 14" అనే ప్రతిభ సుమారు లక్షన్నర రాలలో పండిస్తున్నారని, 1962లో ఎక్కువ దిగుబడి, నాణ్యతగల "సందికం" అనే ప్రతి రకాన్ని ఈ కేంద్రంలో కనిపెడగా అయిదు వేలఎకరాలలో పండించారని, ఈ కేంద్రంలో "లక్కీ" ప్రతిరకంపై 12 శాతం ఎక్కువ దిగుబడి ఇచ్చి, దీనివలుపులు ఇలాంటి కాకిడికి నిలవగల కొత్తరకం "1301 డి. డి." అనే ప్రతిభ కనిపెట్టి, రైతులకు అందచేయడానికి అవిరళ కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కేంద్రంలోనే వర్షాధారం కింద పండించడానికి అనువైనదిగా "ఏ. ఆర్. ఎస్. 72" అనే ప్రతిభ కనిపెట్టారని. ఇది ఎకరాకు ఎనిమిది వందల పౌండ్ల వంట దిగుబడి ఇస్తుందని, పోలిపోడవు 31/32" దూది దిగుబడి శాతం 37, 42 కేంద్ర నూలు తీయవలసివుందని ఆయన వివరించారు.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ రాష్ట్రంలో ప్రధాన ఆహారం వరి తరువాత ద్వితీయ స్థానంలో వున్న జొన్న వంటను 64 లక్షల ఎకరాలలో వేసి 14½ లక్షల టన్నులు ఉత్పత్తి చేస్తున్నారని. ఈ పరిశోధన కేంద్రంలో ప్రయోగంవలన హైబ్రిడ్ జొన్నను కనిపెట్టారని, దీనికంటె ఎక్కువ దిగుబడినిచ్చే "బి. ఎస్. 2941" అనే రకాన్ని కనిపెట్టారని. ఇదిగాక "బి. ఎస్. "3691" అనే పొట్టిరకం జొన్న 80 రోజులలో వంటకు వచ్చి ఎకరాకు 1,500 పౌండ్ల దిగుబడిని ఇస్తుందని అన్నారు.

అధ్యక్షత వహించిన శ్రీ మల్లు సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ఈ పరిశోధన కేంద్రం చేస్తున్న కృషితో రైతులు ఎంతో మేలు పొందుతున్నారని, కాగా, రైతులుముందుకు వచ్చి ఈ పరిశోధన కేంద్రానికి అవసరమైన సహకారం అందించవలసిన కోరారు.

కళాశాలలో 'సేవా సమితి'

నూజివీడులో స్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నూజివీడు, మార్చి 4 — స్థానిక పౌరసౌకర్యాల సంఘం శ్రీ ఏ. కే. కె. బసవరావు అధ్యక్షతన మొన్నసమావేశమై, పేదవారికి వైద్యసేవ కలిగించడానికి ఇటీవల కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల సమావేశం ఏర్పాటు చేసి, "సేవాసమితి"ని ప్రారంభించారు.

సమితికి అధ్యక్షులుగా శ్రీ మాధవాచార్యులు, విద్యార్థులనుంచి అధ్యక్షులు శ్రీ వై. వి. ఎస్, శేషపతిరావు, ఉపాధ్యక్షులు శ్రీ పి. రంగారావు, కార్యదర్శి శ్రీ నారాయణప్రసాద్, సహాయ కార్యదర్శి శ్రీ డి. చిరంజీవిరావు ఎన్నికయారు.

సమితి ప్రధాన కార్యక్రమంగా పేదవ్యాధిని గురించి తెలియచేస్తూ వాటి నివారణోపాయాలు గల కరపత్రాలను పంచుతూ చేశారు.

హుజూరునగరులో పాఠశాల వార్షికోత్సవం

హుజూరునగరు, మార్చి 4— స్థానిక పెరండిరి పాఠశాల వార్షికోత్సవం ఇటీవల జరిగినది. మున్సిఫ్ మజిస్ట్రేటు శ్రీ వెంకట నరసయ్య అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. విశ్వనాథం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ శేషగిరిరావు వార్షిక నివేదికను సమర్పించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శ్రీ టి. లక్ష్మీరెడ్డి వివిధ పోటీలలోని విజేతలకు బహుమతులను వందారు.

శాసనసభ్యునికి మునిసిపల్ కౌన్సిల్ సభ్యత్వం

రద్దుచేస్తూ చీరాలలో తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, మార్చి 4 — కాసనసభ్యులుగా మునిసిపల్ కౌన్సిలులో సభ్యత్వం కలిగి ఉన్న శ్రీ వరగాని కోటయ్యను కౌన్సిల్ సభ్యత్వానికి అనర్హులుగా ప్రకటిస్తూ మొన్న జరిగిన చీరాల మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో తీర్మానించారు.

కౌన్సిల్ హాలులో జరిగిన ఈ సమావేశానికి చైర్మన్ శ్రీ వద్దే నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కౌన్సిల్ అజెండాలో కి పద్దెనిమిదవ అంశం మీద చర్చ సాగుతూ మూడు నెలలలోపల ప్రతి సభ్యుడు ప్రమాణ స్వీకారం చేయవలసిన, అలా చేయకపోయిన పక్షంలో ఆ సభ్యత్వం రద్దవుతుందని ఉన్న నిబంధన ప్రకారం శ్రీ కోటయ్య ప్రమాణ స్వీకారం చేయనందున ఇప్పుడు ఈ పద్ధతిగా తీర్మానం చేసినట్టు తెలియవస్తున్నది.

ఇలా ఏ సభ్యత్వాల రద్దు అవుతుందని శ్రీ కోటయ్యకు తెలియచేసినట్లు, అందుకు ఆయన సమాధానం పంపుతూ, ప్రభుత్వం తరువాత అమలులోకి తీసుకువచ్చిన ఉత్తరువుల నమునరించి కాసనసభ్యుడు కాసనసభలో విధ్యుక్తుడుగా సభ్యత్వం కలిగి ఉండే వారికి పదులలోని ఆ నిబంధన వర్తించదని, అందువల్ల తమ సభ్యత్వం రద్దు కావడమనే సమస్యే ఉదయించదని తెలియచేసినట్లు తెలుస్తున్నది.

నిడదవోలులో సబ్-రెజిస్ట్రారు స్థాపనకై విజ్ఞాపన

నిడదవోలు, మార్చి 4— స్థానిక పౌరసౌకర్యాల సంఘం శ్రీ ఏ. కే. కె. బసవరావు అధ్యక్షతన మొన్నసమావేశమై, నిడదవోలులో చిరకాలం నుంచి ప్రభుత్వం సబ్ రిజిస్ట్రారు స్థానంఏర్పడాలని, ఎందుకు అవసరమైన విధిన నిర్ణయం తదితర వివరాలు అన్ని పూర్తి చేసి, ఇంత వరకు ప్రజలకు ముఖ్యంగా అవసరమైన సబ్ రిజిస్ట్రారు స్థానంఏర్పడకపోవడం ఇదివరకే ఇందుకు అలక్ష్యం చేస్తున్నారో తెలియడం లేదని, కనుక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఈవిషయంలో తగు తర్క తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించారు.

హుజూరునగరు సమితిలో పోలియో ప్రబలినట్టు వార్త

హుజూరునగరు, మార్చి 4— సమితిలోని గ్రామాలలో కొందరుపిల్లలకు పోలియోవ్యాధిన సమాచారం అందినది. ఈ విషయంలో కాసనసభ్యులు శ్రీ ఎ. రామదేవరావు విజ్ఞప్తిని వెరక్కుదించుకొని నల్లగొండజిల్లా హెల్త్ ఆఫీసరు సమితికి వచ్చి పరిశీలనలు జరిపారు.

పలిదండ్రులు తమపిల్లలకు పోలియో నిరోధక వాక్సిన్ ఇప్పించడానికి ఆతురత పడుతున్నారు. అవసరాన్ని గుర్తించి పోలియో నిరోధక వాక్సిన్ సరఫరా చేయవలసిందిగా సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. విశ్వనాథం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆకాశవాణి

బుధవారం, మార్చి 6

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం. 6-10 భక్తిరంజని. 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 మాక్తిముకావళి. 6-50 బజారు ధరలు. 6-55 విరామసంగీతం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 హైదరాబాద్ వార్త. 7-45 హిందీ పాఠము. 8-00 ఆంగ్లంలో వార్తలు. 8-15 హిందీలో వార్తలు. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం. ఫిల్మ్ సంగీతం. 1-00 మహిళా సమాజం. 1-30 ఆంగ్లంలో వార్తలు. 1-40 హిందీలో వార్తలు. 1-50 తెలుగులో వార్తలు. సా॥ 5-55 స్థానిక ప్రకటనలు. 6-00 ఆంగ్లంలో వార్తలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 వాద్య బృందం. 6-30 మధువన్. 6-45 వెలుగుబాట. 7-00 తెలుగులో వార్తలు. 7-15 వంటపిండి. 7-45 ఈ నెల పాట. 7-50 వాద్య సంగీతం 8-00 పిల్లనాటిక. 8-30 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం. 9-00 ఆంగ్లంలో వార్తలు. 9-15 ఢిల్లీ నుంచి రిలే. 10-30 ఆంగ్లంలో వార్తలు. 10-35 జనగణమన ప్రసారం సమాప్తి.

హైదరాబాద్-బి

283. మీ (1060 కిలోసై)

ము॥ 2-00 చిత్రపథి పి. 2-10 ఉర్దూలో వార్తలు. 2-20 సుగమసంగీత్. 2-50 సుగమసంగీత్ రా॥ 8-30 గాత్రం. 9-00 సుగమ సంగీతం 9-15 తెలుగులో వార్తలు. 9-30 తెలుగులో కార్యక్రమం. 10-00 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతగానం. 6-30 నేటి కార్యక్రమ వివరణ. 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 సంగీత సుధ. 8-45 చిత్రగానం. 9-15 యోగాసనం. 9-45 వాద్యసంగీతం: వీణ. 10-55 ఆంగ్లంలో వార్తలు. ము॥ 12-00 కార్మికుల కార్యక్రమం. 12-30 పాఠశాలలకు. 1-30 వాద్యగోష్ఠి. 1-45 చిత్రగానం. సా॥ 5-30 సంగీత పాఠం. 6-00 విరామసంగీతం. 6-15 కార్యక్రమ వివరణ, వాణిజ్య వార్తలు. 6-30 వాద్య సంగీతం. 6-45 చిత్రగానం. 7-30 వ్యవసాయదారులకు. 8-45 రేడియో న్యూస్ రీలు. 9-00 ఆంగ్లంలో వార్తలు. 10-00 చిత్రగానం. 10-30 ఆంగ్లంలో వార్తలు. 11-05 జనగణమన ప్రసారం సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-57 వందేమాతరం, మంగళధ్వని. 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంగీతమంజరి. 7-30 మద్రాసు ఎవరికి. 8-00 ఆంగ్లంలో వార్తలు. ము॥ 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 ఆంగ్లంలో వార్తలు. 6-05 మద్రాసు ఎవరికి. 6-30 హిందుస్థానీ అళ్ళ - నాటిక. 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంగీతమంజరి. 7-30 చిత్రగానం 8-00 అంజలి. 8-50 ఉర్దూ ఇన పాట. 9-00 ఆంగ్లంలో వార్తలు. 9-15 ఢిల్లీ నుంచి రిలే. 10-30 జాతీయగీత సూచన జన గణమన. ప్రసారం సమాప్తి.

వార్తలు, 9-15 ఢిల్లీ నుంచి రిలే. 10-30 ఆంగ్లంలో వార్తలు 10-40 జాతీయగీతం జనగణమన. ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

283. మీ (1060 కిలోసై)

ము॥ 2-00 చిత్రపథి పి. 2-10 ఉర్దూలో వార్తలు. 2-20 సుగమసంగీత్. 2-50 సుగమసంగీత్ రా॥ 8-30 గాత్రం. 9-00 సుగమ సంగీతం 9-15 తెలుగులో వార్తలు. 9-30 తెలుగులో కార్యక్రమం. 10-00 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతగానం. 6-30 నేటి కార్యక్రమ వివరణ. 6-40 ఆంగ్లంలో వార్తలు. 6-45 సంగీత సుధ. 8-45 చిత్రగానం. 9-15 యోగాసనం. 9-45 వాద్యసంగీతం: వీణ. 10-55 ఆంగ్లంలో వార్తలు. ము॥ 12-00 కార్మికుల కార్యక్రమం. 12-30 పాఠశాలలకు. 1-30 వాద్యగోష్ఠి. 1-45 చిత్రగానం. సా॥ 5-30 సంగీత పాఠం. 6-00 విరామసంగీతం. 6-15 కార్యక్రమ వివరణ, వాణిజ్య వార్తలు. 6-30 వాద్య సంగీతం. 6-45 చిత్రగానం. 7-30 వ్యవసాయదారులకు. 8-45 రేడియో న్యూస్ రీలు. 9-00 ఆంగ్లంలో వార్తలు. 10-00 చిత్రగానం. 10-30 ఆంగ్లంలో వార్తలు. 11-05 జనగణమన ప్రసారం సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-57 వందేమాతరం, మంగళధ్వని. 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంగీతమంజరి. 7-30 మద్రాసు ఎవరికి. 8-00 ఆంగ్లంలో వార్తలు. ము॥ 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 ఆంగ్లంలో వార్తలు. 6-05 మద్రాసు ఎవరికి. 6-30 హిందుస్థానీ అళ్ళ - నాటిక. 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంగీతమంజరి. 7-30 చిత్రగానం 8-00 అంజలి. 8-50 ఉర్దూ ఇన పాట. 9-00 ఆంగ్లంలో వార్తలు. 9-15 ఢిల్లీ నుంచి రిలే. 10-30 జాతీయగీత సూచన జన గణమన. ప్రసారం సమాప్తి.

జీవవాక్యం

"ప్రాజెక్టు ప్రాంతానికి చెందిన బంజరు భూములను వేలం వేయడం తగునా?"

ప్రాజెక్టు ఏరియాకు చెందిన బంజరు భూములను వేలం వెయ్యాలన్న ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తున్నాను.

అక్రమణదారులైన పేదలకు లక్ష మందికి ప్రభుత్వం ఇటీవల పట్టాలు మంజూరు చేయడం పంతొమ్మిదిగంటల సమయం. అయితే, ఇంతటితో ఈ సమస్య తీరిపోలేదు. గత అయిదారు సంవత్సరాలుగా భూములను అక్రమించి అనేక కష్టనష్టాలకోర్చి వాటిని బాగు చేసికొన్న మరికొన్ని పేదమందికి పట్టాలు ఇవ్వకపోవడం ప్రభుత్వం కలిపించుచున్నది.

అభివృద్ధి కార్యక్రమాలకు డబ్బు చాలా అక్కరగా వున్నది కనుక ప్రాజెక్టు ఏరియాలో చేరివున్న బంజరుభూములను వేలం వేయడంద్వారా కొంత ధనాన్ని సమకూర్చుకొనదలచినట్టు ప్రభుత్వం చెబుతున్నది. కాని ఇది న్యాయమైనదేనా? అంతే కాదు, ప్రభుత్వం తలపెట్టిన పోవలిస్టు పథకాన్ని నిర్మాణానికి కూడా ఇది పూర్తిగా విరుద్ధం.

దేశంలో వున్న లక్షలాది పేదలకు భూపంపిణీ కంగుచేయవలసి వుద్దేశంతో ప్రభుత్వం భూసంస్కరణలను ప్రవేశపెట్టినది. కాని అందులోని కలిగిన ప్రయోజనం బహుస్వల్పం. నిజానికి పేదలకు భూపంపిణీ నిమిత్తం ఉద్యమం ద్వారా పేదలకు భూపంపిణీ కల్పించవలసినవి ఎంతో కృషి జరిగింది. ఈ పరిస్థితులలో దక్కు కావలసినంత మాత్రాన బంజరు భూములను వేలం వేయడం సమర్థనీయమైన విధానం కాదు.

ఇంతకుపూర్వం బంజరు భూముల సంపదలో ప్రాజెక్టు ఏరియాలో వున్న భూములకు మార్కెటు ధర నిర్ణయించి అత్యల్పమైన పేదలకు 2½ ఎకరాలకు మించకుండా పంచడం జరిగినది. ఈ విధంగా రాంపేచు ఏరియాలో పది వేల ఎకరాల భూమి పేదలకు పంచడం జరిగినది. అదే విధానాన్ని అనుసరించడం ఉత్తమం.

ప్రభుత్వం ప్రాజెక్టుల కోసం వందలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన మాట నిజం. ఇందువలన ఇంకా పూర్తి ప్రయోజనం చేకూరకపోయినా ఆహార పదార్థాల ఉత్పత్తి బాగా పెరిగినది. ఇంకా పెరగడానికి అవకాశం వున్నది. అయితే, ప్రాజెక్టులవలన హెచ్చు ప్రయోజనం పొందినవారు ఎక్కువ భూములు వున్న భూస్వాములే అనే వాస్తవాన్ని ప్రభుత్వం మరచిపోకూడదు.

పూర్వం ఎకరం అయిదు వందల రూపాయలకు లభించిన ధరవున్న భూమి. నీటి సౌకర్యంవల్ల అకస్మాత్తుగా అయిదు వేలకు పెరిగినది. ఇందువలన వందలాది ఎకరాలు పెట్ట భూములు వున్న రైతుల ఆస్తి విలువ వందిండ్లకు పైగా పెరిగినది. అలాంటి వారినుంచి ప్రభుత్వం అదనపు సమ్మతి విధానం ద్వారా కొంత ధనాన్ని రాబట్టి కొనవచ్చు.

అలాగే పట్టణాలలో ఆస్తులు వున్నవారి ఆస్తి విలువ కూడా విపరీతంగా పెరిగినది. పెట్రోలియమ్ వ్యాపారంలో పలు రోజులకు విపరీతంగా ఆస్తుల ధర పెంచుకొని కోటీశ్వరులవుతున్నవారిని వదిలిపెట్టి సామాన్యమైన పేద ప్రజానీకానికి అదనపు సమ్మతి భారంతాని ఇతర భారాలు కాని వేరే పద్ధతిగా ఆలోచించడం మంచిదికాదు. ఇది మన లక్ష్యమైన సోషలిస్టు విధానానికి గొడ్డలిపెట్టవంటిది.

అక్కల కోటయ్య,
కాసనసభ్యులు, సభ్యుడు.

దుమ్ముకొండ పర్వతం పద్దకు రహదారి సౌకర్యాలు

తూర్పు గోదావరి జిల్లా అడతీగలకు 20 మైళ్ళ దూరాన దుమ్ముకొండ పర్వతం వద్ద గొర్రెమంద అనేపేరు ఉన్న పెద్ద కొండ గుహలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రికి రెండు రోజులపాటు తిరునాళ్ళు జరుగుతాయి.

ఈ కొండ గుహను ఆనుకొని చిన్న సెలయేరు కూడా ప్రవహిస్తున్నది. 70 మైళ్ళ దూరంలో వున్న రాజమండ్రి, కాకినాడ నుంచి గోకవరం, ఏలేశ్వరం, గుర్రేడు, కొడగండి ప్రాంతాల నుంచి వేలాది స్త్రీ, పురుషులు వస్తూంటారు. గిరిజనులు అడవి ప్రాంతాల నుంచి పర్వతాల మీదుగా ప్రయా

భూగర్భ జలసిధులపై రాష్ట్రంలో సర్వే

15,185 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో ముగిసినట్టు అసెంబ్లీలో మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 4—

కేంద్ర భూగర్భ సర్వే వారు ఆంధ్రప్రదేశ్‌లో దశలవారీ కార్యక్రమంగా భూగర్భ జలాల సర్వే జరుపుతున్నట్లు వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీలో చెప్పారు.

తరచు దుర్భిక్షానికి గురిఅయ్యే ప్రాంతాలకు ఈ సర్వేలో అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు ఆయన చెప్పారు.

శ్రీ కే దివ్యా ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ భూగర్భ సర్వేకు చెందిన ఎనిమిదిమంది ఈ కార్యక్రమంలో నిమగ్నమైనట్లు మంత్రి వివరించారు.

అనంతపురం, కడప, తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలలో వి 16,185 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో సర్వే పూర్తి అయినదని, గుంటూరు జిల్లాలో సర్వే ఇప్పుడే ప్రారంభమైనదని మంత్రి చెప్పారు.

ఒక్క అనంతపురం జిల్లాలోనే 7500 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో సర్వే జరిగినదని కృష్ణా జిల్లాలో 1695 చదరపు కిలోమీటర్లు, తూర్పు గోదావరిలో 1540 చదరపు కిలోమీటర్లలోను సర్వే పూర్తి అయినదని, గుంటూరు, తెనాలి తాలూకాలలో సర్వే జరుగుతున్నదని శ్రీ నారాయణరెడ్డి తెలియజేశారు.

ఈ సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన చేయాలని రైతాంగ ప్రాంతాలకు ఇదివరకు కొయ్యలేని ప్రాంతంలో సర్వేను చేపట్టాలని సదస్సులు సభ్యులు సూచించారని మంత్రి తెలిపారు.

జిల్లా ప్రాంతంలో మిగిలిన తాలూకాలలో క్రమంగా సర్వే చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు.

గుంటూరు జిల్లా అభివృద్ధి సంస్థ

మంగళగిరిలో సమావేశం

మంగళగిరి, మార్చి 4— గుంటూరు జిల్లా డెవలప్‌మెంటు బోర్డు సమావేశం మొన్న మంగళగిరి పంచాయతీ సమితి కార్యాలయంలో సమితి ప్రెసిడెంటు శ్రీ అన్నపరెడ్డి వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన జరిగినది.

వ్యవసాయ శాఖ డిప్యూటి డైరెక్టరు శ్రీ నరసింహారెడ్డి సమితి ప్రాంతంలో వ్యవసాయాభివృద్ధికి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. శ్రీ నారాయణస్వామి కూడా మాట్లాడారు.

పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టరు మాట్లాడుతూ మందిపరకలను పూర్తిగా తయారయిన వస్తువులుగా తయారు చేసే ఫ్యాక్టరీలు పెట్టి, నమ్ముకొంటే, కార్బన్‌పాడి, జిన్నింగు ఫ్యాక్టరీలను స్థాపించడానికి రైతులు పూనుకొనవలెనని వారికి ప్రభుత్వం అన్ని విధాల సహాయపడుతుందని వివరించారు. ఎగుమతాభివృద్ధి కార్యాధికారి శ్రీ యోగి రెడ్డి కూడా మాట్లాడారు.

మంగళగిరిలో వ్యవసాయానికి ఉపయోగించే వస్తువుల వ్యాపారాన్ని స్థానికంగా నిలబడుతున్నట్లు గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పేడూరి వాగీశ్వరరావు వెల్లడించారు.

మంగళగిరి పంచాయతీ సర్పంచ్ శ్రీ జల్లా శ్రీనివాసరావు, పెదవడ్లపూడి పంచాయతీ సర్పంచ్ శ్రీ నాగళ్ల రామకృష్ణయ్య, మరికొందరు రైతులు ఇప్పుడు గురించి మాట్లాడారు.

గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం మాట్లాడుతూ 1966-69లో మంగళగిరి పంచాయతీ సమితి చేపట్టవలసిన అభివృద్ధి పనులను వివరించి వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల కార్యక్రమాలలో అగ్రస్థానం చేయాలని అన్నారు.

ఎర్రపాలెం గోదావరిలో ధాన్యాగారాలకు స్థలాలు

తాలూకాలవారీ వివరాలు

కాకినాడ, మార్చి 4— జిల్లా పర్యటనలో ఉన్న ఆహార మరియు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ వి. రామస్వామి మొన్న గోదావరి జిల్లాలో ప్రెసిడెంట్ డిప్యూటీ కలెక్టరు సామయాజులు, ఎస్. నాల్బన్, తాడేపల్లిగూడెం అసిస్టెంటు గ్రేడింగ్ సర్వేయింగ్ ఆఫీసర్ శ్రీ పి. భక్తవత్సలం, పశ్చిమ ఈ తాలూకా గ్రామాలలో రైతులు విత్తనాలు ప్రకటించలేదు. పెట్టిన కేసులు, ఉండుకు అయి, భీమవరం 12 తాడేపల్లిగూడెం అయిన కొవ్వూరు 29 లూ... అయి, ఎర్రపాలెం ఏడు.

వీటి కాక జిల్లాలో ప్రత్యేక బోర్డుతాలు వాయి కూడా కేసులు పెడుతున్నారు.

అక్కిచెట్లి ధాన్యం ఇప్పటి దు 42 మి. విత్తనం దు. 83 మంది దు 83 లో ఉన్నది.

ధాన్యం సమయం ఇలా వుండగా, తూమి కస్తు బకాయిలు పెట్టిన కస్తుం వసూళ్లను ప్రతి దినం రెవిన్యూ శాఖోద్యోగులు గ్రామాలలో తిరుగుతున్నారు.

కట్టవలసిన ఎన్ను ఎంతో పోటీపులు రైతులందరికీ అందినట్లుగా తెలుస్తున్నది.

"ప్రజాస్వామ్యమే దేశానికి శరణ్యం"

విజయవాడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి శ్రీ సిద్ధారెడ్డి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 4— దేశానికు ప్రజాస్వామ్యమే అనువైనదని, దానిలో సమస్యలు ఎదుర్కొంటూ ముందుకు పోగిపోతాయని నిన్న నాయంత్రం ఇక్కడ జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో పశుపాలన శాఖ మంత్రి శ్రీ కేంగ్ సిద్ధారెడ్డి పేర్కొన్నారు.

అధికారంలోవున్న కాంగ్రెసు ప్రభుత్వం కూడా కొన్ని తప్పులు చేస్తున్నదని, అంతమాత్రాన ప్రజాస్వామ్యాన్ని విమర్శించడం తగదని పరిపాలన సాధ్యం సాగాలంటే క్రమశిక్షణ ఉండాలని తమ కోర్కెలు తీరకపోతే మాత్రాన అసంతృప్తిని పెల్లడించడం అంత మంచిదని కాదని ఆయన అన్నారు.

పరిపాలన సక్రమంగా సాగాలంటే ముఖ్యమంత్రికి స్వేచ్ఛనివ్వాలని అన్నారు. కానీ పనిచేయకపోతే దేవతలు కారని వారికి కోర్కెలు ఉండడం సహజమేనని వారి అభిప్రాయాలకు అనుగుణంగా మెలగుమా పార్టీని కూడా నడిపించుకు రావడంలో కొన్ని అసంతృప్తులు జరగడం తప్పదని ఆయన తెలియచేశారు.

భారత దేశంలో మిగిలిన రాష్ట్రాల కంటే మన రాష్ట్ర ప్రజలే కాంగ్రెసును ఇంకా దగ్గరగా, తొగిడి ఇప్పుడూ కాంగ్రెసే ప్రభుత్వమే అనేక మంచి కార్యక్రమాలు చేపట్టిందని ఆయన అన్నారు.

పదిన్నర తరగతి వరకు ఉచిత విద్యా విధానాన్ని అమలు పరచనున్నదని, ఎదురూపాయలోపు భూమిగిస్తు మాఫీ చేసిందని, అనేక ప్రాజెక్టుల నిర్మాణం తలపెట్టిందని. వాటి ఎలికాలు యువతరం వారు అనుభవించుగలరని మంత్రి తెలియచేశారు.

కాంగ్రెస్ సంస్థ పూర్వాపరాలు వివరించి పూర్వం త్యాగధనులే పనిచేశారు చేరినవారిని త్యాగానికి బాటి ఎదురుచూడ వేదు సంపాదనకు పదవులకు పోటీపడుతున్నారని అన్నారు. త్యాగధనులను ఎన్నికల్లో గెలిపించడం జరిగిందని అన్నారు. ఓట్లు మన పక్షాన్నుపోయే అభ్యర్థులను కూడా ఎన్నుకొనడం జరుగుతున్నదని, తారిమన ప్రత్యామ్నాయపోటీ ఎదిపాలన కొనసాగవలసి వస్తున్నదని అయన వెల్లడించారు.

సమావేశం పిటి కాంగ్రెసు భవనంలో అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షతన జరిగింది.

కార్యక్రమం ఆ డాక్టర్ టి. ఏ. ఎస్. శంకరరావు అతిథులందరకు తెలియచేశారు.

విజయవాడలో తనుబండారాల ధరల తగ్గింపు

యువతులు ఆందోళనచేయాలని సిటి యూత్‌లీగ్ విజ్ఞప్తి

విజయవాడ మార్చి 4— విజయవాడలోని హోటళ్లు యజమానులు తినుబండారాల ధరలు తగ్గించని కారణంగా సిటి యూత్ లీగ్ ఆందోళన చేయవలసినట్లు యువతులు అందరూ ఆందోళనలో పాల్గొనాలని లీగ్ కార్యదర్శి శ్రీ గండు పాండురంగారావు విజ్ఞప్తి చేశారు.

ఆహార వస్తువుల ధరలు పెరిగాయని మిషన్ హోటళ్లు యజమానులు తినుబండారాల ధరలను పెంచారని, గత రెండు నెలలుగా నిత్యావసర వస్తువుల రేట్లు తగ్గుముఖం పట్టినా యజమానులు ధరలను తగ్గించక పోవడం కోచపడుతుందని, ఇట్టి పరిస్థితిలో యువతులు ఆందోళన చేయడం తప్ప వేరు మార్గంలేదని ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

బలివె పంచాయతీలో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం

బలివె, మార్చి 4— ఇటీవల కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా బలివె పంచాయతీలో శ్రీ మానం వెంకట్రామయ్య, రంగాపేట హరిజనవాడలో శ్రీ మానం శ్రీరామచంద్రమూర్తి విద్యుద్దీపాలకు పారంభోత్సవం చేశారు. సర్పంచ్ శ్రీ కే. శేషగిరిరావు అధ్యక్షతన సభ జరిగినది. బహిరంగసభలో సర్వశ్రీ మానం వెంకట్రామయ్య, మానం శ్రీరామచంద్రమూర్తి, కాకరాల సత్యనారాయణ లింగాల సుబ్బారావు ప్రభృతులు ఉపన్యసించారు. ఉప సర్పంచ్ శ్రీ వాగుల వెంకయ్య వందన సమర్పణలో సభ జయప్రదంగా ముగిసినది.

కందుకూరు తాలూకా నాటక కళాసమితి

కందుకూరు, మార్చి 4— నెల్లూరు జిల్లా కందుకూరులో "కందుకూరు తాలూకా నాటక కళాసమితి" వారు శ్రీ పైడిపాటి నారాయణరావు అధ్యక్షతన సమావేశమై ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ పి. వి. నారాయణరావు
ఉపాధ్యక్షులు: శ్రీ పి. ఎస్. చంద్రమౌళి, శ్రీ పి. ఎస్. ప్రకాశరావు. కార్యదర్శి శ్రీ ఎస్. శ్రీనివాసరావు. కోశాధికారి: శ్రీ వీహెచ్. శ్రీనివాసులు. మరి నలుగురు సభ్యులు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd.- Vijayawada-2
Editor: Narla Venkateswararao

గూడూరు పి. ఆర్. క్లబ్ నిర్వహించిన టెబిల్ టెన్నిస్ టోర్నమెంటులో గెలిచిన శ్రీ సంకర శేఖర్‌కు శ్రీ పొన్నలూరు కోటారెడ్డి (గూడూరు మున్సిపల్ చైర్మన్)గారు సిల్వర్ రోలింగు కప్పును అందజేస్తున్న దృశ్యం

క్రీడాభిరామం

వెల్లింగ్టన్ క్రికెట్ టెస్ట్:

8 వికెట్ల తేడాతో ఇండియా ఘనవిజయం

న్యూజిలెండ్ జట్టుపై 2-1 అధిక్యం

వెల్లింగ్టన్ (న్యూజిలెండ్), మార్చి 4—

ఇక్కడ జరిగిన మూడవ క్రికెటు టెస్టు పోటీలో ఇండియా న్యూజిలెండ్‌ను ఓడించి, ఇంత అధిక్యాన్ని సంపాదించింది.

జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో

వరకు జరిగిన పోటీలలో 2-1

న్యూజిలెండ్ జట్టు 186 పరుగులు 199 పరుగులు స్కోరు చేయగా ఇండియా 327 పరుగులు. రెండు వికెట్లకు 61 పరుగులు సాధించింది.

మొన్న శనివారం ఆటముగిసే వరకి నాలుగు వికెట్లు నష్టానికి 143 పరుగులు చేసిన న్యూజిలెండ్ నేటిఉదయం ఇన్నింగ్స్ ప్రారంభించి 199 పరుగులకేలంకా అవుటయ్యారు.

ఇండియన్ స్పిన్ బౌలర్స్ ఇంకా 56 పరుగులకే మిగిలిన అందరి వికెట్లు పడగొట్టారు.

న్యూజిలెండ్ 199 పరుగులకే రెండవ ఇన్నింగ్స్‌లో అంతా అవుట కావడం వల్ల పోటీలో గెలుపొందడానికి ఇండియా కేవలం 59 పరుగులు మాత్రమే చేయవలసివుంది.

ఇండియా జట్టు తమ రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించింది. భోజన విరామసమయానికి వికెట్లు నష్టపోకుండా 43 పరుగులు సాధించింది.

భోజన విరామం తర్వాత ఎంతో హుషారుగా సాగిన ఆటలో ఇండియా పోటీలో గెలుపొందడానికి రెండు వికెట్లు కోల్పోయింది.

ఈ రెండు వికెట్లు న్యూజిలెండ్ బ్యాట్స్‌మెన్ కీత్ థామ్సన్, బ్రూస్ టేలర్ బౌలింగ్‌లో పడినవనునవి.

నేటి ఆటలో లెఫ్ట్ ఆర్మ్ లెగ్ స్పిన్నర్ నడకర్ణి తీవ్రంగా ప్రయత్నించినా... వరకర్ణి ధాటికి న్యూజిలాండ్ వికెట్లు గాలికి కూలినట్టు కూలిపోయాయి.

నడకర్ణి మొత్తం 30 ఓవర్లు బౌలింగ్ చేసి 43 పరుగులకే అరు వికెట్లు నష్టపరిచాడు నడకర్ణికి ప్రసన్న మంచి మంచి తోడ్పాటు లభించింది. రెండవ ప్రక్క అప్ స్పిన్నరి ప్రసన్న మూడు వికెట్లు పడగొట్టాడు.

199 పరుగులకు న్యూజిలెండు జట్టును అంతా అవుట చేసి, బ్యాటింగ్ ప్రారంభించిన ఇండియా జట్టు 59 పరుగులు సంపాదించడ వలసివున్నది. ఇందుకనేడు దాదాపు నాలుగు గంటల ఆటయేగాక, రేపటి రోజు కూడా పూర్తిగావున్నది

అంటే ఇండియా. విజయం సాధించే వరకి ఇంకారోజన్నర మిగిలివున్నది.

నాలవది, అఖరిది అయిన టెస్ట్ అక్టోబరులో ఏడవ తేదీ నుంచి ప్రారంభ మవుతుంది.

ఇండియా జట్టు పేర్లను రేపు ప్రకటిస్తారు. అయితే మూడవ టెస్టులో పాల్గొన్న ఆటగాండ్రకే ఎంపికైన మార్పులు వుంటాయనిపించుచున్నవి ఎటోడి చెప్పారు.

స్కోరు వివరాలు: ఇండియా మొదటి ఇన్నింగ్స్ 327 పరుగులు. న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్ 186 పరుగులు

న్యూజిలెండ్ రెండవ ఇన్నింగ్స్: మ్యూరే 26 బౌలింగ్ 14, కాంగ్‌డన్ 51, పొలార్డ్ 1, జడ్సి 60, థామ్సన్ 0, టేలర్ 28, మోట్జ్ 9, కోరింజీ 5, అలబాస్టరీ నాట్ అవుటు, 2 హార్వర్డ్ 0 ఎక్స్‌ట్రాలు: 7 మొత్తం 199 ఆలౌట్.

వికెట్ల పతనం: 1.35, 2.42 3.49, 4.135 5.148, 6.179, 7.192, 8.198, 9.199.

బౌలింగ్ వివరాలు: సూర్తి 8-1-31-0 జయసింహ 5-1-10-0 నడకర్ణి 30-12-48-6 దేవ్ 16-5-42-1 ప్రసన్న 20-2-3 56-3 సుబ్రహ్మణ్యం 2-1-10-0

ఆంధ్ర స్టేట్ క్యారమ్స్ చాంపియన్ షిప్ పోటీలు

ఏప్రిల్ మొదటి వారం గుంటూరులో

గుంటూరు, మార్చి 4 — ఆంధ్రరాష్ట్ర క్యారమ్స్ చాంపియన్‌షిప్ పోటీలు గుంటూరు క్రికెటియన్ క్లబ్ ఆవరణలో ఏప్రిల్ మూడవ తేదీ నుంచి. ఏడవ తేదీ వరకు క్లబ్ ఆధ్వర్యాన జరుగుతాయి.

ఆంధ్రప్రదేశ్ క్లబ్బులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీలు అనుమతించిన సభ్యులు మాత్రమే ఈ పోటీలలో పాల్గొనవలసి వుంటుందని గుంటూరు క్రికెటియన్ క్లబ్ సంయుక్త కార్యదర్శి శ్రీధరి బుమార్ తెలియజేస్తున్నారు.

"శ్రీ డి. కుమార్, కాయింట్ సెక్రటరీ గుంటూరు క్రికెటియన్ క్లబ్. మూడవతేదీ ఆదివారం పేట, గుంటూరు" చిరునామాకు వ్రాసి పూర్తి వివరాలు పొందవచ్చును.

ఎంట్రీలు చేరుటకు తుది గడువు మార్చి 20 వ తేదీ.

పురుషులు సింగిల్స్, పురుషుల డబుల్స్ సింగిల్స్ ఆంధ్ర స్టేట్ కర్ల్స్‌కు, వ్యక్తులకు పురుషులకు సింగిల్స్, పురుషుల డబుల్స్ అందరకూ.

బాలుర క్రికెటు జట్టుకు ప్రభుత్వం బహుమతులు

న్యూఢిల్లీ, మార్చి 4— 1967 లో పిల్లల్లో పర్యటించిన భారతీయ బాలుర క్రికెట్ జట్టులో పిల్లలకు ఒక్కొక్కరికి మూడు దూరదర్శనాలను నగదు బహుమతి ఇవ్వాలని కేంద్రవిద్యామంత్రి డాక్టర్ త్రిగుణ సేన్ నిర్ణయించారు.

ఈ జట్టు తమ పర్యటనలో చూపిన ప్రావీణ్యానికి చిహ్నంగా ఈ బహుమతులు ఇస్తారు

గుంటూరు కుటుంబ నియంత్రణ శిబిరంలో 618 ట్యూబెక్టమీ ఆపరేషను

గుంటూరు, మార్చి 4— ఎట్టణంలో ఏర్పాటుచేసిన కుటుంబ నియంత్రణ శిబిరంలో ఇంతవరకు 2,618 ట్యూబెక్టమీ ఆపరేషనను చేయడం జరిగింది

ఈ ఏడురోజులలో ఈ సంఖ్య మూడు వేలు కాగలదని భావిస్తున్నారు.

గన్నవరంలో ఇటీవల నిర్వహించిన మొదటి కుటుంబ నియంత్రణ శిబిరంలో 2150 ఆపరేషన్లు చేశారు.

విపణివీధి

విజయవాడ మార్చి 4—

బులియన్ మార్కెట్

పండి 1 కిలోగ్రాము	504.00
" 10 గ్రాములు	5.10

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	490.00
పాలకొల్లులో	470.00
అమలాపురంలో	450.00

ధాన్యం (కొత్తవి)

అక్కుమ్ము	34.50
వెంబర్లు	41.25

బియ్యం (కొత్తవి)

అక్కుమ్ము	72.69
వెంబర్లు	86.42

అపరాలు

కందులు	121.00
మినుములు	105.00
పెసలు	105.00
శనగలు	140.00
వేరుశనగకాయలు	86.95
వేరుశనగ పప్పు	125.00
వేరుశనగ నూనె	276.20

గుడివాడలో జనసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

గుడివాడ, మార్చి 4— ఇటీవల జరిగిన భారతీయ జనసంఘం సర్వసభ్య సమావేశం శ్రీ లక్ష్మీరాజు గోకరి శ్వరరావు మెడ మీద శ్రీ మరిరెడ్డి శ్రీనివాసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది ఆ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా జనసంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు శ్రీ బల్లిగుర్రు సత్యనారాయణచౌదరి శ్రీ పిన్నమేడ వెంకటరావు హాజరయారు. కింది వారితో నూతన జనసంఘం కమిటీని నూతనంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ తులసాని పూర్ణచంద్రశేఖరరావు ఉపాధ్యక్షులు: శ్రీ చందిరాల నీలకంఠరావు, శ్రీ రేకపల్లి రామారావు. కార్యదర్శి: శ్రీ జంగ సింహాచలం. సహకార్యదర్శి: శ్రీ మొక్కపాటి చంద్రశేఖరరావు. కోశాధికారి: శ్రీ పెదబల్లు జటంబరావు.

మిగతిన కార్యవర్గం సభ్యులను వియమించే అధికారం అధ్యక్షులకి ఇచ్చారు.

"కమ్యూనిస్టుల నుంచి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి"

— బెంగాల్ కాంగ్రెసు నాయకుల విజ్ఞప్తి

కలకత్తా, మార్చి 4—

కమ్యూనిస్టుల చేతులలో ప్రమాదంలోవున్న ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత సహించదలసిందిగా పశ్చిమ బెంగాల్ సీనియర్ కాంగ్రెసు నాయకులు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ అతుల్య ఘోష్, పశ్చిమబెంగాల్ పి. సి. సి. అధ్యక్షుడు డాక్టర్ పి. కె. బందేరీ విన్న ఒక్కటి ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ పై విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ బెంగాల్ బందేరీ అధ్యక్షత వహించారు. రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టిన తర్వాత కాంగ్రెసు అధ్యర్యాన జరిగిన మొదటి బహిరంగ సభ.

శ్రీ పి. సి. సేన్ ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యంలో ఎన్నిక మన్న కమ్యూనిస్టేతర పార్టీలు, అనేక కారణాలవల్ల కాంగ్రెసులో చేతులు కలపకపోయినప్పటికి, ప్రజాస్వామ్య రక్షణకు ఏమర్ కాంగ్రెసు ఏకం కావాలని విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసు భారత భూమిలో బలంగా ప్రేమ్మవి వున్నదని, డాక్టర్ ఎ. రూ విద్యా వింపలేరని, కమ్యూనిస్టేతర పార్టీలు కాంగ్రెసుతో చేతులు కలిపితే మంచిదని శ్రీ సేన్ అన్నారు.

ఈ చిన్న చిన్న పార్టీలన్నీ కాయి ప్రజాస్వామిక స్వభావాలు కలవని చెప్పుకొంటూ, కమ్యూనిస్టులతో ఎలా సహకరించగలుగుతున్నవని శ్రీ సేన్ ఆశ్చర్యంవ్యక్తం చేశారు.

చిన్న పార్టీలతో చేతులు కలపడం క్రమంగా వాటిని తమలో కలిపేసుకోవడం కమ్యూనిస్టుల పన్నుగడలని ఎంతో కాలంగా కమ్యూనిస్టులు పథకాలు చేసారని అయన చెప్పారు.

మధ్యంతరం ఎన్నికలు విషయాన్ని ప్రస్తావించి, శ్రీ సేన్ పాధ్యమైనంత త్వరలో ప్రజల తీర్పును ఎదుర్కొనడానికి కాంగ్రెసు ఎల్లప్పుడూ సిద్ధంగానే వున్నదని అన్నారు.

ప్రతి యోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థులు నెగ్గినప్పుడే ప్రజాస్వామ్యం సుస్థిరం కాగలదని శ్రీ సేన్ చెప్పారు.

కాంగ్రెసు నుంచి కొందరు సభ్యులు వీరి పోవడాన్ని ప్రస్తావించి, ఇటువంటి పార్టీల మార్పిడి పూర్వం కూడా కలదని ఇలా కొందరు పోవడంవల్ల పక్షం బలపడిగల దని అయన వివరించారు.

ఇండియా మార్క్సిస్టువార్టీ

కొట్టాయం, మార్చి 4 — ఇండియా మార్క్సిస్టువార్టీ జాతీయ సంఘ సమావేశం ఏప్రిల్ ఆరవ తేదీనుంచి కలకత్తాలో జరగనున్నట్లు శ్రీ ఎం. కె. గోపాలన్ నిన్న రాత్రి ఇక్కడ తెలియజేశారు.

కాలికటలో మార్చి మూడవతేదీన జరిగిన పక్షం కార్యకర్తలు కచ్చ అవార్డుకు సిద్ధపడగా ప్రదర్శన జరిపారు.

AEI లాంపులు ఎక్కువ కాంతితో దీర్ఘకాలం నిలుస్తాయి!



AEI (ఇండియా) రేంజ్
జనరల్ లైటింగు పర్పస్ లాంపులు: 15W నుంచి 1500W వరకు
స్వల్పమైన రేక మందుపొర మాదిరిగా, సిల్వర్ లైటు మరియు క్లియర్.
పూర్తిసెట్ ట్యూబులు: 2 అడుగులు (20W), 4 అడుగులు (40W).
5 అడుగులు (50W). స్వీట్ మరియు శక్తివంతం పెరిగేవి. వల్లని క్లియర్, తెల్లనివి.
పెట్రోల్ సేవర్ డిస్చార్జి లాంపులు: 80W నుంచి 400W వరకు
బల్బు & ఫ్లాష్ లాంపులు: 2.5V నుంచి 6.2V.
ప్రత్యేక లాంపులు: అలంకరణ, ఎక్స్‌రకం, కాండిల్, నైట్ మరియు రియోస్టాట్‌లు విశ్వాసం

AEI ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో తెలియదగిన పేరు!

ఎసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
హెడ్ ఆఫీసు: క్రౌన్ హౌస్, 13, రాజేంద్ర నాథ్ ముఖర్జీ రోడ్, కలకత్తా-1
బెంగుళూరు . బొంబాయి . కోయంబత్తూర్ . హైదరాబాద్ . జలంధర్ . కాన్పూర్
మద్రాస్ . నాగపూర్ . న్యూఢిల్లీ

/ESJA 71.

ఆంధ్రప్రదేశ్: ఏజెంట్లు: ఎమ్. శ్రీనివాసాచార్యులు & కో. (హైదరాబాద్), 3465 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు-3; లినెన్ డీలర్లు: శేఖర్ & రావు, కాన్వెంట్ వీధి, విజయవాడ; కుమార్ హార్డ్‌వేర్ ఇంజనీరింగ్ కో సేవన్ రోడ్డు, విజయవాడ; మదరరాజులు & కో., గాంధీనగర్ (కొమరేపల్లి క్యాంకి పక్కన), గుంటూరు; నాగేశ్వరరావు రాజమండ్రి: మోటార్ & జనరల్ స్టోర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొబ్బిలి; కిరణ్ ఇంజనీరింగ్ కో జి. ఎన్. టి రోడ్డు, ఏలూరు; గాంధి మిల్ స్టోర్స్, విజయనగరం: శ్రీ వెంకటరమణ ఎలక్ట్రికల్స్ బోస్ రోడ్డు, తెనాలి; ప్రభాత్ ఏజెన్సీస్, బోస్ రోడ్డు, తెనాలి; శ్రీ రామా మోటార్ & జనరల్ స్టోర్స్, గాంధీబజారు, అనంతపురం; కిరణ్ & కో., స్టేషన్ రోడ్డు, చిత్తూరు; పవర్ ఎలక్ట్రిక్ కార్పొ, 5-1-756 సుల్తాన్ బజారు, హైదరాబాద్; సుదాస్ ఎలక్ట్రికల్స్ ఆఫీస్ రోడ్డు, హైదరాబాద్; భారతి ఎలక్ట్రిక్ కో. మెయిన్ రోడ్డు విశాఖపట్నం, ప్రదీప్ ఎలెక్ట్రికల్ కార్పొరేషన్, రైల్వేస్టేషన్ రోడ్డు సికింద్రాబాద్; ఈస్టర్న్ ఆంధ్రప్రదేశ్ సీడ్స్, పిల్లాయి, హైదరాబాద్.

ఏజెన్సీల పునర్నిర్మాణం

జయశ్రీ జాతీయ వారపత్రిక

ఉగాది సందర్భంగా ఎన్నో ముఖ్యమైన మార్పులు తెస్తున్న సందర్భంగా అన్ని పట్టణాలలోను ఏజన్సీల పునర్నిర్మాణం జరుగుతున్నది. దీపావళి పండుగలోపు ఏజంట్లు మార్చి 15 లోగా దరఖాస్తు చేయాలి.

ఉగాది సందిక కథల ప్రత్యేక సంచికగా వుంటుంది.

కాపీ—మనూరు 50 పైసలు, —వెల 30 పైసలు

అన్ని వివరాలకు:

మేనేజరు, జయశ్రీ వారపత్రిక—విజయవాడ-2.

14 వ చేనేత వస్త్రాలు

స్పెషల్ రిబేటు ప్రతి 1 రూ. పైన 10 పైసలు

3-3-68 నుండి 10-3-68 వరకు

చేనేత వస్త్ర ప్రదర్శనము

విజయవాడ ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో జరుగును.

5-3-68 మంగళవారం కార్యక్రమములు:

సా॥ 5.30 గంటలకు ఫ్యాషన్ పేరేడ్ (శ్రీలకుమారమ్మ) మరియు బహిరంగసభ

రా॥ 7.00 గంటలకు డ్రామా "ఉషాపరిణయము"

(వెంకటరామ నాట్యమండలి, కూచిపూడి)